# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

కూటమి ప్రభుత్వంలో అధికా రులపై దాడులు చేస్తే సహించే ది లేదు


విజయవాడ | సంపుటి:13 | సంచిక:213 | ఆదివారం | డిసెంబర్ 29, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana









# కసాయికి కళ్లెం పడిందోచ్..

-తప్పుడు లెక్కలతో తప్పుడు పనులు
-సమాచార అధికారులనే బురిడీ కొట్టిచ్చే ప్రయత్నం. .
-చిన్న పత్రికలలో ఆశలు నింపిన ఆ ఇద్దరు అధికారులు..
-వాస్తవాలు చూసి విస్తుపోయిన మహిళా అధికారి..
-అమ్మో ఇదెంత అన్యాయమని ఆలోచనలో అధికార యంత్రాంగం..
-అక్రమాలకు అడ్డుకట్ట వేయగలిగిన ఏపీఎస్ఎస్
-సంపాదకుల శ్రేయస్సు పరమావదిగా..
-చిన్న పత్రికల మనుగడే ముఖ్యంగా ముందడుగు ..
-అధికారుల చొరవతో జీవం పోసుకొనున్న సంపాదకులు..
-మంత్రి పార్థసారథి కి మొక్కాల్సిందే..
-అందరి జీవితాల్లో కాంతి ని నింపిన జెడి కిరణ్..
-ఆదర్శంగా నిలుస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ స్వర్ణలత..
-అందరి మనస్సుల్లో హిమము కురిపించిన హిమాన్స్ శుక్లా ..
-చంద్రబాబు కు జేజేలు పలుకుతున్న జర్నలిస్టులు..
-లోకేష్ ను శభాష్ అంటున్న సంపాదకవర్గం..
-కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆసలు నింపిన కూటమి సర్కార్...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

"అల్పుడెపుడు పల్కు నాడంబరముగానుసజ్జనుండు బల్కు జల్లగానుకంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునావిశ్వదాభిరామ వినురవేమ.నీచుడు డంబములు చెప్పుచుండును. మంచివారు మెల్లగా మాటలాడుచుందురు. తక్కువ ఖరీదైన లోహము అయిన కంచు దదదదమని మ్రోగునట్లు, యెక్కువ ఖరీదైన బంగార ము అను లోహము మ్రోగదుకదా"వేషధారినెపుడు విశ్వసింప గరాదు...విశ్వ దాభి రామ వినురవేమ"వేషధారినెపుడు విశ్వసింపగరాదువేషదో షములొక విధయె యగునురట్టుకాదె మునుపు రావణు వేషంబువిశ్వదాభిరామ వినురవేమ"ఇలా ఇంకెన్ని వేమన సుమతి శతకాలు చెప్పుకున్న ప్పటికి ఈ కసాయి వాడి లీలలు తెలియవు అందరికి.సాధార ణంగా పాము మాత్రమే తన పిల్లలను తింటుందని సామేత ఉంది. కానీ ఇక్కడ ఒక కసాయి వేలాది మంది సంపాదకులను చావు దెబ్బకొట్టేలా చేసిన ప్రయత్నాలు అప్రయత్నంగా మారి పోయాయని చెప్పక తప్పని పరిస్థితి.



మిగతా 2లో

# అంతా అష్టదిక్పాలకులదేనంటా..

-అక్కడ ఏమి జరిగినా ఏది చేయాలన్న వారేనట..
-వారు ఏదయినా చేయచ్చు నట..
-వారి ఆగడాలు అడ్డుకట్టపడు తుంటే వారి వాగుడు మాములు కాదు..
-పుస్తకావిష్కరణతో పుస్తులు తెంచాలనుకున్నారు..
-పాటల పేరుతో పాపపు పనులు చేసే వాడొక పెద్ద అండ..
-వీరందరికి కొండంత అండ ఓ కుట్ర దారుడు..
-ఈ కుట్రలో పేరులో ఉన్నవి ఆచరణలో లేని చెల్లి కాని చెలి..
-కాసులిస్తా పీకలు కోసేయ్ అంటున్న ఓ కాటికాపారి..
-కూతురిని అంటూ కూడా ఆ కూతలు కూస్తుంటే..
-తన కూతురైతే ఇలానే కారు కూతలు కూస్తాడా అని కామెంట్స్..
-కాగితాలు రాసుకుని కారు కూతలు కూస్తూ ఇంకెన్ని కొంపలు కూల్చుతారో..
-మనిషి పోయిన మొబైల్ మాట్లాడుతు ఉంటే..
-అదే జీడిమెట్ల రౌడీ మాయాజాలం..
-వాడి బ్రతుకొక నటన...నాణెం కోసం నాటకాలు వేస్తుంటే..
-ఆయకెందుకు వీరి ఆశయాలు అంట కడుతున్నారో..
-ఆయన నిజంగా అశపడ్డాడ లేక వీరే అలా అంటున్నారా..
-ఓ రూపమా ఇదేనా నీ అసలు రూపం..
-నీ రూపాయి కోసం ఇంకెన్ని రూపాలు మారుస్తావే..
-రూపాయి శాస్వితం కాదుగా..
-ఆ నలుగురు... ఈ నలుగురు... ఇంకెన్ని నేరాలు చేస్తారో..
-అందరిని కాకులు అంటూ ఆ కాకి కూతలు కూస్తుంటే..
-ఇక ఈ నారీమణికి నూకలు లేకుండా చేస్తారా..
-న్యాయమన్నది ఆ..ఈ నలుగురిదే నా...
-ఓ న్యాయమా...ఏమిటీ ఈ అన్యాయం..
-ఇంకెంత మందిని నీ పొట్టన పెట్టుకుంటావ్ ..
-ఓ కాలమా ఇది నీకు తగునా..
-ఎవరా అష్టదిక్పాలకులు...వీరు చేయ బోయే అరిష్టమేమిటీ...
-అందరూ చదవండి...ఆలోచిం చండి... ఆపై ఆత్మవిమర్శ చేసుకోండి...

(కృష్ణసింధు,ప్రజాభూమి ప్రతినిధి, క్రైం)

మీప్రజాభూమిలో వచ్చే సంచికలో...

## ముగిసిన మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

న్యూఢిల్లీ: నిగమ్ బోధ్ ఘాట్‌లో భారత మాజీ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, నవ భారత నిర్మాత మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్ని కేంద్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అశ్రు నయనాలతో మాజీ ప్రధాని మన్మోహన్‌కు పార్టీలకతీతంగా నేతలు కడసారి వీడ్కోలు పలికారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, తదితరులు పాల్గొన్నారు.పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, రేవంత్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ ప్రముఖులు మన్మోహన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఢిల్లీ నిగంబోధ్ ఘాట్ వద్ద మన్మోహన్ సింగ్ అంత్యక్రియలలో తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు పాల్గొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళుర్పించి తుది వీడ్కోలు పలికారు.





# ఇకపై 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్

-190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు నిర్ణయం
-108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా ఇకపై రూ.4వేలు
-అందుబాటులోకి కొత్తగా 58 మహాప్రస్థానం వాహనాలు
-నాణ్యమైన వైద్యం కోసం ఇన్సూరెన్స్ పద్ధతిలో ఎన్టీఆర్ వైద్యసేవ కార్యక్రమం
-ప్రతి మండలంలో జన ఔషధి స్టోర్స్ ఏర్పాటు
-ప్రివెంటివ్ హెల్త్ కేర్ కు ప్రాధాన్యం ఇచ్చేలా వైద్య శాఖ ప్రణాళికలు



2

# రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం

ప్రముఖుల చిత్రాలు-చరిత్రతో వినూత్నంగా అసెంబ్లీ కేలండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




# రాజకీయ కక్షతో అరెస్టులకు కుట్ర పన్నారు

-తప్పుడు ఆరోపణలతో వ్యక్తిత్వ హననం చేస్తున్నారు -బియ్యం షార్టేజీని అడ్డు పెట్టుకుని తప్పుడు కేసులు
-బియ్యం షార్టేజీకి డబ్బు చెల్లించినా క్రిమినల్ కేసులు -ఇప్పటి వరకు ఎవరి మీద ఇలా కేసులు పెట్టిన దాఖలా లేదు
-నేను పారిపోయానంటూ దురుద్దేశంతో విష ప్రచారం చేస్తున్నారు
-నా తల్లి మీద ఒట్టేసి చెబుతున్నా. నేను ఏ తప్పూ చేయలేదు:మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య స్పష్టీకరణ

2

## తెలంగాణ క్యాబినెట్ భేటీ వాయిదా..!

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన జరుగాల్సిన తెలంగాణ కేబినెట్ భేటీని వాయిదా వేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు సంతాప దినాల్లో భాగంగా ఆయనకు నివాళులర్పించేందుకు సోమవారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

దీంతో ఆ రోజు తలపెట్టిన తెలంగాణ కేబినెట్ భేటీని వాయిదా వేసినట్లుగా ప్రభుత్వం పేర్కొంది.తదుపరి మళ్లీ కేబినెట్ భేటీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై ప్రభుత్వం ప్రస్తుతానికి ఎలాంటిస మాచారం వెల్లడించలేదు.

రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాల పై, భూమి లేనినిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపైన, కుల గణన, స్థానిక సంస్థలఎన్నికలు వంటి కీలక అంశాలపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారనిభావించారు. దీంతో ఈ దఫా జరుగబోయే కేబినెట్ భేటీపై ఆయా వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

ప్రజాభూమి

## జనవరి 1 వేడుకలు ప్రతి జంక్షన్ వద్ద పోలీస్ బలగాలు

ప్రజాభూమి పలాస:

జనవరి 1 వేడుకలు ఎస్పీ కీలక సూచనలు ఈనెల 31న రాత్రి నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి జిల్లా ప్రజలకు ఎస్పి మహేశ్వర్ రెడ్డి పలు సూచనలు చేశారు ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు రాత్రి బహిరంగ ప్రదేశాలలో రహదారులపై నూతన సంవత్సర వేడుకలు నిర్వహించ రాదన్నారు 31 వా అర్ధరాత్రి ఒంటిగంట తరువాత ప్రజలు ఎవరు రహదారు లపై తిరగరాదని చెప్పారు జిల్లావ్యాప్తంగా ప్రతి జంక్షన్ వద్ద పోలీస్ బృందాలు ఉంటాయని హెచ్చరించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీస్ శాఖ అధికారులు మరియు పలాస మండల పోలీసులు అధికారులు హెచ్చరించారు



# ఇకపై 108, 104 సేవలకు సింగిల్ సర్వీస్ ప్రొవైడర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వైద్య ఆరోగ్య శాఖను మళ్లీ గాడిన పెట్టి....పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. ఉండవల్లి లోని తన నివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై శనివారం సీఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సీఎం నిర్ణయాంచారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సీఎం అన్నారు. సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వచ్చే అవసరం లేకుండా...సాంకేతికత ద్వారా వైద్య సాయం పొందే పరిస్థితి తీసుకురావాలని సీఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సీఎం సూచించారు.కొత్త అంబులెన్స్‌ల కొనుగోలుకు నిర్ణయంప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సీఎం చర్చించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 108, 104 సర్వీసులకు విడివిడిగా ఆపరేటర్లు ఉండేవారు. 2020 తరువాత కాల్ సెంటర్‌తో కలిపి ముగ్గురు ఆపరేటర్ల ద్వారా సేవలు అందించారు. ప్రభుత్వం నేడు మళ్లీ కొత్తగా టెండర్లకు వెళ్లనున్న నేపథ్యంలో సింగిల్ ఆపరేటర్ ద్వారా మూడు సేవలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న 108 సర్వీసులు అందిస్తున్న 190 అంబులెన్స్‌లు ఫిట్‌నెస్ కోల్పోయాయి. 2016లో కొనుగోలు చేసిన వీటిని మార్చాల్సి ఉంది. ఇందులో 54 వాహనాలు 5 లక్షల కి.మీ కంటే ఎక్కువ తిరిగి ఉండగా.....65 వాహనాలు 4 లక్షల కి.మీపైగా తిరిగాయి. 71 వాహనాలు 2.5 నుంచి 4 లక్షల కి.మీ తిరిగాయి. వీటిని అన్నింటినీ పూర్తిగా మార్చి కొత్తవాహనాలు కొనుగోలు చేయాలనే ప్రతిపాదనకు సీఎం అంగీకారం తెలిపారు. వీటి కోసం రూ.60 కోట్లు ఖర్చుఅవుతుంది. 104 సర్వీసుల్లో గతంలో ల్యాబ్ టెక్నిషియన్ ఉండేవారు. మైక్రోస్కోప్, స్క్రీనింగ్ పరీక్షలు చేసేవాళ్లు. రాపిడ్ డయాగ్నోస్టిక్ కిట్స్ అందుబాటులో ఉండేవి. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నిషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు. 108 సిబ్బందికి అదనంగా రూ.4 వేలు108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని...వీరికి జీతంతో కలిపి అదనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది.

దీన్ని తిరిగి పెంచి....గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలు తరలించేందుకు మహాప్రస్థానం వాహనాలను ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య పెంచాల్సి ఉందని అధికారులు తెలపగా సీఎం దానికి కూడా అంగీకరించారు. ఇందులో భాగంగా 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆసుపత్రుల వద్ద అంబులెన్స్ మాఫియా వంటి ముఠాల ఆగడాలు సాగడానికి వీల్లేదని సీఎం అధికారులకు స్పష్టంచేశారు. ఆత్మీయులను కోల్పోయి బాధల్లో ఉన్న ప్రజలను పీల్చుకుతినే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిసీఎం సూచించారు. ఆరోగ్య బీమాతో నాణ్యమైన వైద్య సేవలుఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభిచనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అదే విధంగా జన్ ఔషధి మందుల షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వామ్యులైన తెలుగు ప్రముఖులను స్మరించుకునేలా 2025వ సంవత్సరానికి రూపొందించిన నూతన కేలండర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లిలోని నివాసంలో ఆవిష్కరించారు. కేలండర్లో ప్రచురించిన ఒక్కో ప్రముఖుడి గొప్పతనాన్ని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో మరోసారి గుర్తుచేశారు. 'సైమన్ గో బ్యాక్' అంటూ తెల్లదొరలను ఎదిరించి స్వాతంత్ర్య ఉద్యమంలో తెగువ చూపిన తెలుగు ధీరుడు శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు భారత రాజ్యాంగ రచనలోనూ అంతే చొరవ కనబరిచారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీ టంగుటూరి రాజ్యాంగంలోని ప్రధానమైన స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ అధికారాలు వంటి అంశాలను రూపొందించడంలో సహాయసహకారాలు అందించారని కీర్తించారు. అలాగే శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభ సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని, ఢిల్లీలో పరిపాలన – శాసనసభ వ్యవస్థపై సిఫార్సులు చేసిన కేంద్రపాలిత ప్రాంతాల కమిటీకి నేతృత్వం వహించారని ముఖ్యమంత్రి చెప్పారు. రాజ్యాంగంలో కీలక సూచనలు :శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలను రాజ్యాంగ సభ ఆమోదించిందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ మోటూరి సత్యనారాయణ జాతీయ భాష గురించి విలువైన సలహాలిచ్చారని, మరో ప్రముఖుడు శ్రీ గోగినేని రంగనాయకులు(ఎన్జీ రంగా) రాజ్యాంగంలో అధికార వికేంద్రీకరణ, అత్యవసర అధికారాలు, రెండు సభలు, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై పలు సూచనలు చేశారని ముఖ్యమంత్రి వివరించారు.ప్రజాస్వామ్యం ప్రతిబింబించేలా కృషి : భూ సేకరణకు నష్ట పరిహారం చెల్లించేలా నిబంధన తీసుకురావడంతో పాటు పాఠశాలలు, దేవాలయాల్లో ఎక్కడా వివక్ష ఉండకూడదని మతం, జాతి, కులం, లింగం ఆధారంగా నిరాదరణ చూపించకుండా నిబంధన రూపొందించాలని శ్రీ వీసీ కేసవరావు రాజ్యాంగసభలో ప్రతిపాదించారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ, అడ్వైజరీ కమిటీ, ప్రాథమిక హక్కులపై సబ్-కమిటీతో సహా తొమ్మిది కమిటీలలో శ్రీ అల్లాడి కృష్ణస్వామి భాగస్వామిగా ఉన్నారని; పౌరసత్వం, ప్రాథమిక హక్కులు, ఎమర్జెన్సీ నిబంధనలపై రాజ్యాంగ సభలో జరిగిన చర్చల్లో చురుగ్గా పాల్గొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. రాజ్యాంగంలో మహాత్మా గాంధీ ఆలోచనలు ప్రతిబింబించేలా శ్రీ మొసలికంటి తిరుమల రావు కృషి చేస్తే.. ఆస్తి హక్కు, జమీందారీ వ్యవస్థ రద్దు గురించిన చర్చలో శ్రీ కళా వెంకటరావు ప్రముఖంగా పాల్గొన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రముఖుల స్మరణ సంతోషంగా ఉంది :నీలం సంజీవరెడ్డి, కల్లూరు సుబ్బారావు, రాజా శ్వేతా చలపతి రామకృష్ణరంగారావు రాజ్యాంగ రూపకల్పనలో అందించిన సహకారాన్ని మరువలేమని ముఖ్యమంత్రి అన్నారు.

భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి బాధ్యత వహించిన నాయకులను – దార్శనికులను స్మరించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. రాజ్యాంగ రచనలో అద్వితీయమైన సేవలందించిన తెలుగు ప్రముఖులు కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి సీతారామయ్య, అల్లాడి కృష్ణస్వామి, కల్లూరు సుబ్బారావు, కళా వెంకట రావు, ఆచార్య ఎన్ జీ రంగా, మొసలికంటి తిరుమల రావు, రాజా శ్వేతా చలపతి రామకృష్ణ రంగారావు, మోటూరి సత్యనారాయణ, దుర్గాబాయి దేశ్ ముఖ్, నీలం సంజీవ రెడ్డి, వి సి కేశవ రావు ల చిత్ర పటాలతో పాటు, ఆనాడు సభలో వారు చేసిన ప్రసంగాంశాలను లభ్యమైన మేరకు ఈ కేలెండర్లో పొందుపరచారు. ఇక సామాజిక మాధ్యమాల్లో శాసన వ్యవస్థ సమాచారం :ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ కోసం తొలిసారి ప్రవేశపెట్టిన సామాజిక మాధ్యమ ఖాతాలను కూడా ప్రారంభించారు. 'ఎక్స్', యూట్యూబ్‌లో @LegisAndhra ద్వారానూ; ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో @legisandhra ద్వారా ఇకపై ఎప్పటికప్పుడు శాసన వ్యవస్థకు సంబంధించిన సమాచారం తక్షణం అందుబాటులోకి వస్తుంది. సభా కార్యకలాపాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని చంద్రబాబు అన్నారు. సామాజిక మాధ్యమాలు కేవలం సమాచారం కోసమే కాకుండా చట్ట సభల్లో అర్థవంతమైన చర్చలకు వేదిక కావాలని, సమాజంలో అవగాహన పెంచడానికి తోడ్పడాలని చంద్రబాబు నాయుడు చెప్పారు.

సవాళ్లను స్వీకరించి, శాసనవ్యవస్థ చేపట్టిన వినూత్న ప్రయత్నాలకు మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ కె రఘు రామకృష్ణ రాజులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె రఘు రామకృష్ణ రాజు, రాష్ట్ర శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర పాల్గొన్నారు.

# కసాయికి కళ్లెం పడిందోచ్..

మొదటిపేజీ తరువాయి

కారణం తనకు ఉన్న మాటల గారడీ ,చావు తెలివితేటలు ,కొంత పాండిత్యం తో పాటు తనను ఎదురించడానికి ఎవరు కూడా సరైన విధానంలో ముందుకు పోలేక పోవడంతో తాను ఆడిందే ఆట పాడిందే పాట గా చెల్లుబాటు చేసుకున్నారు చెల్లుబాటు అయ్యినన్ని రోజులు. తాము కూడా ఓ పత్రిక నడుపుకుని సంపాదకునిగా చెలామణి అవుదామని ఎంతో మంది ఉన్నారు.అయితే నేడు రోజు రోజు కు పుట్టగొడుగుల్లా సంపా దకులు సంచరిస్తున్నారు నేటి ఆధునిక సమాజంలో.సంపాదకీయం అంటే సంపాదించుకోవడమే గా అబ్బో అదెంత పని అంటూ వస్తున్నారు చాలామంది.దాని లోతుకు పోతే ఆ లోతు చాలా ఉంటది.అయితే ఇటువంటి పరిస్థితుల్లో పత్రిక లు ఎక్కువ కావడంతో దీర్ఘకాలికంగా శాసిస్తున్న నాటి కురువృద్ధులు కి కొంత మింగున పడని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో 2024 -2026 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల కి నూతన అక్రిడేషన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సంకల్పించి సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి సూచించారు. ముఖ్యమంత్రి ఆదేసాను సారం మంత్రి సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్స్ శుక్లా ఇతర అధికారులతో కలిపి సచివాలయ సమావేశ మందిరంలో చక్కటి విందు భోజనం పెట్టి చక్కటి సలహాలు సూచనలు ఇస్తూ అందరి సలహాలు సూచనలని ఎంతో సౌమ్యంగా విని అందరికి సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సెలవిచ్చారు. అయితే సమావేశం జరిగిన తదనంతర పరిణామాలు సోషియల్ మీడియాలో చక్కర్లు కొట్టిన ఒక జీవో ఈ రాష్ట్రంలో ని ఏ ఒక్క సంపాదకున్ని బ్రతికించే విదంగా లేక పోగా చావే మార్గమని అన్న దోరణికి తెచ్చేలా చేసింది. అయితే ఆ జీవో అబద్ధమని నిరూపించే ప్రయత్నం లో రాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘం ApSS అనేక విధాలుగా అధికారులతో సంప్రదింపులు జరిపి సంపాదక వర్గం తీవ్ర సంక్షోభంలో ఉన్నదని స్వయాన ముఖ్యమంత్రి కార్యాలయం కు వినతి చేయడం జరిగింది. అయితే ఆ వినతులని ఆంధ్రప్రదేశ్ యూనియన్ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ApUWJ (ఇది ఆంద్రాది) పోరాటం కూడా తోడు కావడంతో ఎందుకింత రాద్ధాంతం జరుగుతుందని ముఖ్యమంత్రి కార్యాలయం విచారణ మొదలు పెట్టింది. ఈ విచారణ సౌమ్యుడు జర్నలిస్టుల పట్ల సానుభూతి కలిగిన మంత్రి కొలుసు పార్థసారథి సంబందిత అధికారులకు సూచించడం తో సమాచార శాఖ లో భీస్మాచార్యుడు లాగా ఉన్న జెడి కిరణ్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వర్ణలత లు అసలు ఈ సంఘాలు ఎప్పుడు పుట్టాయి వీటిలో ఏది ఎంత మంది సభ్యులు న్నారని ఆరా తీస్తే అమ్మో ఇదేమిటని నోరెళ్లబెట్టేంత పని అయింది. అయ్యయ్యో ఇంత కాలం ఇన్ని భ్రమల్లో ఉన్నామా మా కళ్ళకు కూడా గంతలు కట్టే ప్రయత్నం చేస్తున్నారా అని అచ్చర్యపోయారు.ఇంత కాలం APSS పోరాటం చేసేది నిజమేనా అని ఆలోచన చేసి చిన్న పత్రిక ల పట్ల ప్రభుత్వానికి వ్యతిరేకత లేదు..ఇలా చేస్తే కూటమి ప్రభుత్వానికి కచ్చితంగా కళంకితం వస్తుందని ముఖ్యమంత్రి కార్యాలయం కు కిరణ్ సమగ్ర నివేదిక అందించి అక్రిడేషన్ విషయం లో అలమరికలు లేకుండా చూసి అందరి జీవితాల్లో క్రాంతి కిరణాలు నింపేలా తనవంతు ప్రయత్నం చేసాడు జెడి కిరణ్.దీనికి అనుగుణంగా మరో ఉన్నతాధికారి స్వర్ణలత అన్ని విధాలుగా పరిశీలించి అందరి సంపాదకులు ప్రయాణం సువర్ణభరితంగా ఉండేవిధంగా తన వంతు సూచనలు చేశారు. దీనితో అక్రిడేషన్ ల గడువు: మరో మూడు నెలలు పొడిగింపు అయింది. అయితే ఈ పొడగింపు కొంతమేర ఇబ్బంది ఉన్నా బహుళ ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి దార్శనికత కి యువమంత్రి లోకేష్ కట్టుబడి ఉన్న మాటకి సమాచార శాఖ కు చెడ్డ పేరు తెస్తే అది ప్రభుత్వానికి మంచిది కాదన్నా ఆ శాఖ సారథ్యం వహిస్తున్న సారధి అందరి మానస్సులో హిమము కూరిపించి కూటమి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత రాకుండా ఉండాలని డైరెక్టర్ హిమాన్స్ శుక్లా నూతన సంవత్సరం లోకూటమి ప్రభుత్వం కలానికి విలువ ఇచ్చి కాంతులు నింపేలా చక్కటి ప్రణాళికలు తయారు చేసి కొంగొత్త ఆశలతో కొత్త అక్రిడేషన్ లు ఇవ్వడానికి కాగితాలు రెడీ చేస్తున్నారని చెబుతూ కూటమి ప్రభుత్వం లో కుట్రలకు తావు లేదని మరో సారి ముఖ్యమంత్రి దార్శనికత ను నిరూపించబోతున్నారు అధికారులు. కావున గత ప్రభుత్వం లో కుట్రకు బలైన వారందరికి కూటమి ప్రభుత్వము లో కొంత మేర ఉపశమనం కలుగుతుందని ఆశిస్తూ కూటమి ప్రభుత్వానికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు... కుట్రలు చేసేవారి కుట్రలు కుదేలు అయ్యాయని చెబుతూ కొత్త కార్డుల కోసం కొంత కాలం వేచిచూద్దాం..

## మాదకద్రవ్యాలు వాడకం వలన జరిగే నష్టాలు..వివరణ

ప్రజాభూమి పలాస:

స్థానిక విద్యావాహిని జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ లో విద్యార్థులతో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన పి సూర్యనారాయణ మీటింగ్ ఏర్పాటు చేసి వారికి మాదక ద్రవ్యాలు వాడకం వలన జరిగే నష్టాలు , సైబర్ కేసుల కోసం, సైబర్ మోసాలు వలన మనం ఏ విదంగా నష్ట పోతున్నాము మరియు రాగింగ్ వలన మన భవిష్యత్తు ఎలా నాశనం అవుతుంది అనేది వారికి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో కాలేజీ ప్రిన్సిపల్ మరియు స్టాఫ్ పాల్గొన్నారు.



# రాజకీయ కక్షతో అరెస్టులకు కుట్ర పన్నారు

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు కేసులు బనాయించి అరెస్ట్ చేసేందుకు కుట్ర చేస్తున్నారని వైయస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆక్షేపించారు. మచిలీపట్నంలో తన సతీమణి జయసుధ పేరుతో ఉన్న గోదాము నుంచి బియ్యం షార్టేజీ వచ్చిందనే అంశాన్ని సాకుగా చూపి.. తనతో పాటు తన భార్య, కుమారుడిని కూడా.. అరెస్ట్ చేయాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నారని ఆయన ఆరోపించారు. బియ్యం షార్టేజీ విషయంలో తన కుటుంబ ప్రతిష్టను దెబ్బతీసేలా, ప్రభుత్వ దర్యాప్తును మించి టీడీపీ అనుకూల సోషల్ మీడియా అత్యుత్సాహంతో ఇష్టారాజ్యంగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని ఇంకా ఏమన్నారంటే..మేమే అధికారుల దృష్టికి తీసుకెళ్లాం: మచిలీపట్నంలో నా సతీమణి జయసుధకు చెందిన గోదాంను రెండేళ్ల క్రితం పౌర సరఫరాల శాఖకు అద్దెకిచ్చాం. దానిలో నిల్వ చేసిన బియ్యంలో షార్టేజీ వచ్చిందని గత నవంబరు 25న గోదాం మేనేజర్ నా సతీమణి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే బాధ్యతగా ఆమె పౌర సరఫరాల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత 5 రోజులకు గోదాం మేనేజర్, ఇదే విషయంపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఒక వినతిపత్రం కూడా ఇచ్చారు. షార్టేజీ వచ్చిన బియ్యంకు సంబంధించి ప్రభుత్వం నిర్ధారించిన విలువను చెల్లిస్తాం లేదా ఓపెన్ మార్కెట్‌లో అంత బియ్యం కొనుగోలు చేసి ఇస్తామని ఆ వినతిపత్రంలో స్పష్టం చేశాం.

ఆ తర్వాత ఈనెల 4న జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోదాం సందర్శించి, బియ్యం నిల్వలను తనిఖీ చేసి, ఆ శాఖ వీసీ అండ్ ఎండీకి నివేదిక ఇచ్చారు. ఆ క్రమంలో బియ్యం షార్టేజీపై చర్యలు తీసుకోవాలంటూ ఈనెల 10న వీసీ అండ్ ఎండీ నుంచి డిఎస్‌ఓకు ఆదేశాలు వచ్చాయి. షార్టేజీ అయిన బియ్యంకు సంబంధించిన విలువను గోదాం యాజమాన్యం నుంచి వసూలు చేయడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వీసీ అండ్ ఎండీ ఆదేశించారు. ఆ మేరకు డీఎస్‌ఓ ఫిర్యాదుతో నా సతీమణి జయసుధ, గోదాం మేనేజర్‌పై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు.గంట వ్యవధిలోనే సొమ్ము జమ చేయమన్నా.. చేశాం: మరోవైపు ఈనెల 13న గోదాం వద్దకు వచ్చిన పౌర సరఫరాల అధికారులు, 10వ తేదీ సంతకంతో జాయింట్ కలెక్టర్ జారీ చేసిన నోటీస్‌ను అంటించి వెళ్ళారు. గోదాములో 3708 బస్తాల బియ్యం షార్టేజీ తేలిందని, దీనికి గానూ రూ.1,70,50,800 ను మూడు రోజుల్లో జమ చేయాలని పేర్కొన్నారు. అంటే మా గోదాంకు నోటీస్ అంటించిన వెంటనే మేము ఆ నగదు జమ చేసేలా కుట్ర చేస్తూ, 10వ తేదీన సంతకం చేసిన నోటీస్‌ను, కేవలం 3 రోజుల టైమ్ ఇస్తూ.. 13వ తేదీన గోదాంకు అంటించి వెళ్లారు. అంటే 13వ తేదీ మధ్యాహ్నం నోటీస్ అంటించగానే, కేవలం గంట వ్యవధిలో, బ్యాంక్ వేళలు ముగిసే సమయానికి మేం ఆ సొమ్ము జమ చేశాం. మాపై కేసులు నమోదు చేయాలనే కుట్రతోనే అధికార యంత్రాంగంతో ఆ విధంగా పని చేయించారు. ప్రభుత్వానికి ఆ సొమ్ము జమ చేసిన తర్వాత, జిల్లా జేసీకి నా శ్రీమతి జయసుధ తరుఫున న్యాయవాది ఒక లేఖను కూడా అందచేశారు. ఉన్నతాధికారుల ఆదేశాన్ని గౌరవించి, చాలా వేగంగా సొమ్ము జమ చేశామని.. అంతే కానీ ఆ నోటీస్‌లో తమపై చేసిన అభియోగాలు అంగీకరించడం లేదని ఆ వినతిపత్రంలో స్పష్టం చేశాం.మా అరెస్టులకు మంత్రి ఒత్తిడి: నా సతీమణిపైన నమోదు చేసిన కేసులో బెయిల్ కోసం న్యాయస్థానంలో ప్రయత్నించిన ప్రతిసారీ ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ ప్రాసిక్యూటర్ ను అందుబాటులో లేకుండా చేయడం ద్వారా పదేపదే వాయిదాలు తీసుకున్నారు. మరోవైపు బియ్యం వ్యవహారంలో నేను పరారైనట్లుగా టీడీపీకి వంత పాడే ఎల్లో మీడియా, సోషల్ మీడియాల్లో ఇష్టారాజ్యంగా విష ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వంలోని ఒక మంత్రి ఏకంగా నన్ను దొంగగా అభివర్ణించారు. ఏ ఆధారాలతో నాపై దొంగతనం నింద మోపారో ఆ మంత్రి స్పష్టం చేయాలి. ఇంకా రాజకీయంగా కక్ష సాధించేందుకు నన్ను, నా కుమారుడిని అరెస్ట్ చేసేందుకు సదరు మంత్రి అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు.మంత్రి మనోహర్‌కు చిత్తశుద్ధి ఉంటే..: పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌కు చిత్తశుద్ధి ఉంటే నేను అడిగిన సమాచారం ఇవ్వాలి. ఈ వ్యవహారంలో సివిల్ సప్లయిస్ వీసీ ఎండీకి కూడా లేఖ రాస్తున్నాను. 2014–15 నుంచి ఇప్పటి వరకు రైస్ మిల్లులకు ధాన్యం రవాణా చేసిన తరువాత ఎన్ని నెలలకు బియ్యంను సివిల్ సప్లయిస్ విభాగానికి అందించారు?. సకాలంలో అలా అందించని వారు ఎందరు?. వారిపైన ఎంత జరిమానా విధించారు?. ఎంత మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు?. ఆ వివరాలు ఇవ్వాలి.

ఇంకా రైస్ మిల్లులు ఆ బియ్యాన్ని మీకు అప్పగించకుండా ఉంటే ఏం చర్యలు తీసుకున్నారు? ఎప్పుడు ఆ మిల్లులకు ధాన్యం వెళ్ళింది? వారి మిల్లులో ఉంచిన బియ్యం ఎప్పుడెప్పుడు బఫర్ గోడవున్ కు వచ్చింది? ఆ వివరాలు కూడా ఇవ్వాలి. అలాగే సకాలంలో బియ్యం ఇవ్వని మిల్లులకు చెందిన బ్యాంక్ గ్యారెంటీలను వసూలు చేశారా? క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారా? ఎగ్గొట్టిన వారిపై ఎక్కడెక్కడ ఏం చర్యలు తీసుకున్నారు?. అలాగే ప్రభుత్వ అధీకృత గోదాముల్లో, రేషన్ షాపుల్లో బియ్యం షార్టేజీ వస్తే డబ్బులు వసూలు చేసిన తరువాత కూడా ఏ అధికారి మీద అయినా కేసు కట్టారా?.. ఈ మొత్తం సమాచారం ఇవ్వాలని వీసీ ఎండీని కోరుతున్నాను. అలాగే మంత్రి మనోహర్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, వెంటనే ఈ వివరాలు ఇప్పించాలి. గతంలో ఏం చేశారు?: 2017 జూలైలో మచిలీపట్నం సెంట్రల వేర్ హౌజ్‌లో 100 టన్నుల బియ్యం షార్టేజీ వస్తే అధికారులు డబ్బు కట్టించుకున్నారు. అంతే కానీ ఎవరి మీద కేసు నమోదు చేయలేదు. 2017–18లో ప్రస్తుతం క్యాబినెట్‌లో ఉన్న ఒకరి రైస్ మిల్లులో ధాన్యం సరఫరా చేసిన తరువాత ఏడాది అయినా కూడా బియ్యం ఇవ్వలేదు. దీనిపై ఆనాటి జాయింట్ కలెక్టర్ ఆ మంత్రికి చెందిన బ్యాంక్ గ్యారెంటీలను నగదుగా జమ చేసుకున్నారు. దీనిపై ఆ మంత్రిపై కేసు ఎందుకు వేయలేదు?. దీనికి వీసీ ఎండీ సమాధానం చెప్పాలి.కేజీ బియ్యానికి రూ.94 చొప్పున చెల్లించాం:

'బియ్యం అమ్మేసుకున్నాం. అవినీతికి పాల్పడ్డాం'. అని మాపై దారుణ ఆరోపణలు చేస్తున్నారు. రూ.40కి ప్రభుత్వం ఇస్తున్న బియ్యాన్ని రేషన్ షాప్‌ల నుంచి మాఫియా రూ.20 రవాణాతో సహా కొనుగోలు చేస్తున్నారని మంత్రి మనోహర్ మాట్లాడారు. అంటే మార్కెట్‌లో కేజీ బియ్యం రూ.20 ఉంటే, మేము గోదాంలో షార్టేజ్ అయిన బియ్యానికి కేజీ రూ.94 చొప్పున చెల్లించాం. అయినా స్థానిక మంత్రి ప్రోద్భలంతోనే మాపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. మమ్మల్ని అరెస్టు చేయాలని కుట్ర చేస్తున్నారు.నా తల్లి మీద ఒట్టేసి చెబుతున్నా..: 'దైవం కంటే ఎక్కువగా నేను భావించే, చనిపోయిన నా తల్లి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. నేను ఏ తప్పు చేయలేదు'.. అని పేర్ని నాని స్పష్టం చేశారు. తమ పార్టీ నుంచి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే తనను టార్గెట్ చేసి, కుటుంబ సభ్యులతో సహా అరెస్ట్ చేయాలని కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి పేర్ని నాని వివరించారు.

ప్రజాభూమి



## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం ఎమ్మెల్యే సుజనా చౌదరి



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. 48వ డివిజన్ ఆళ్ల నాగయ్య వీధిలో రూ 31 లక్షల 95 వేలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.49 వ డివిజన్ పరిధిలో వీరయ్య వీధి కొండ ప్రాంతం లో రూ 37 లక్షల 57 వేలతో రిటైనింగ్ వాల్ పనులు, నన్నే సాహెబ్ వీధిలో రూ 19. 95 వేలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ ను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటామని అందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పురపాల శాఖ మంత్రి నారాయణ పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అభివృద్ధి పనులు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బుల్లా విజయ్, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు, మరుపిళ్ళ రాజేష్, మహాదేవు అప్పాజీరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, (చంటి)మైలవరపు దుర్గారావు, అర్షద్, బడుగు వెంకన్న, పల్లె పోగు ప్రసాద్, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ పొందుతున్న సంజా ఉత్సవ్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 26, 2024 నుండి మారిస్టల ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సంజా ఉత్సవ ఎస్ హెచ్ జి మేళలో ప్రజలు చురుగ్గా పాల్గొంటున్నారని పిఒయుసిడి వెంకటనారాయణ అన్నారు. శనివారం ఉదయం సంజా ఉత్సవ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుండి ఆదరణ అనుకున్న దాని కంటే ఎక్కువ వస్తుందని స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన బందుకు పైగాస్టార్లలో ప్రదర్శన మరియు అమ్మకాలు గణనీయంగా జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు అన్న వయసుల వారికి ఆకర్షించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, కిడ్స్ ప్లే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని తెలిపారు.

## అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని 30 న వామపక్షాల ఆందోళనలు...

### జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ధర్నాలు జయప్రదానికి పిలుపు..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ పట్ల అనుచితంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 30 న వామపక్షాల దేశవ్యాప్త నిరసనలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపు ఇచ్చారు.శనివారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.దుర్గా ప్రసాద్ అధ్యకతన జిల్లా వామపక్షాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజుబాబు తదితరులు మాట్లాడుతూ పార్లమెంటు లో అంబేద్కర్ పట్ల అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ అభిమానులను, ప్రజాస్వామిక వాదులను అవమానపరిచే విధంగా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలతో రాజ్యాంగం పట్ల బిజెపి వైఖరి ఏమిటో దేశప్రజలకు మరోసారి అర్థమైందన్నారు. ప్రధానమంత్రి మోడి కూడా అమిత్ షా ను వెనకేసుకు రావడం శోచనీయమన్నారు. అమిత్ షా దేశప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. పార్లమెంట్ అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. 30 వ తేదీ జిల్లా కేంద్రం, డివిజన్ కేంద్రాలు, మండల కేంద్రాల్లో వామపక్షాలు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో అంబేద్కర్ అభిమానులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని కోరుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు నిరసన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు కొల్లి రవి, రైతు కూలీ సంఘం నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన జగ్గిరెడ్డి మేనమామ

**భూ కబ్జాలు, ఇతర సమస్యలపై పలువురు వినతి**

**అర్జీలు స్వీకరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే బడేటి చంటి**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి 2.83 ఎకరాలను మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రోద్భలంతో అతని మేనమామ, గోపాలపురం మాజీ సర్పంచ్ పద్మనాభ రెడ్డిలు ఆక్రమించుకున్నారని దీనిపై కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ లో ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని.. వైసీపీ నేతల భూ కబ్జాపై విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భవనాలకోసం ఆ స్థలాన్ని వినియోగించాలని అర్జీ దారుడు కోట చంద్ర శేఖర్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే బడేటి చంటిలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన రాజులపూడి ఆరుద్ర విజ్ఞప్తి చేస్తూ ఆస్తుల విషయంలో తమ బంధువులు రాజులపూడి సోమశేఖర్, భరత్ లనుండి తమకు రక్షణ కల్పించి.. తమపై దౌర్జన్యానికి దిగిన వారి మీద చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన తేజస్విని విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారిడి ఆరోగ్య పరిస్థితి భాగోలేదని.. బ్రెయిన్ డ్యామేజ్ అయ్యిందని బ్రెయిన్ కు ఆక్సిజన్ సరిగ్గా అందక ఇబ్బంది పడుతున్నట్లు డాక్టర్ చెప్పారని.. దయ చేసి తన కుమారుడి ఆరోగ్యం కోసం సాయం చేయాలని ఆమె నేతలకు విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం జిల్లా హిరమండలం కొల్లి వలస గ్రామానికి చెందిన భవిరి సింహాచలం విజ్ఞప్తి చేస్తూ.. వంశధార ప్రాజెక్ట్ కింద తమ ఇల్లు పోయి ఆధారం లేక ఇబ్బంది పడుతున్నామని. తాము కొల్పోయిన ఇంటికి ప్యాకేజి రాలేదని.. దయ చేసి తమకు రావాల్సిన ప్యాకేజి ఇప్పించి అలాగే ఇండ్ల స్థలాన్ని మంజూరు చేయాలని వారు వేడుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ చిట్టినగర్ కు చెందిన కొల్లి దుర్గారావు విజ్ఞప్తి చేస్తూ.. బుంగా తిమోతి అనే వ్యక్తి తనకు పోస్ట్ ఆఫీసులో ఉద్యోగాలు పడ్డాయని చెప్పి తనకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి తన వద్ద రూ. 6, 00,000 తీసుకుని మోసం చేశాడని అతనిపై చర్యలు తీసుకొని తనకు డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

## ఉద్యోగ అవకాశాల ద్వారా యువతకు బంగారు భవిష్యత్తు

**ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నదే లక్ష్యం.**

**జాబ్ మేళా ద్వారా జిల్లాలో లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలు.**

**ఎంపీ కేశినేని శివనాధ్, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరికి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ప్రముఖ కంపెనీల సహకారంతో జాబ్ మేళాను నిర్వహించి జిల్లాలో లక్ష మంది నిరోద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పీబీ సిద్దార్థ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళాను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమా మహేశ్వరరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేశినేని శివనాధ్ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలానే లక్ష్యంతో వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో వెనుకబడిన మన రాష్ట్రానికి ముందు చూపు కలిగిన ముఖ్యమంత్రి ఉండడం అదృష్టమన్నారు. గతంలో విజన్ 2020 అంటే కొందరికి నమ్మకం కలగలేదని హైదరాబాద్ నగరాన్ని ఐటీ రంగం ద్వారా ఎంతో అభివృద్ధి చేసి లక్షాలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. విభజన అనంతరం ఏర్పడిన మన రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలు నిరుద్యోగ యువత నిర్వీర్యంగా మారారన్నారు. ఈ తరుణంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా పదవీ భాద్యతలు చేపట్టి టీసీఎస్, రిలయన్స్, గూగుల్, జిందాల్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకున్నారన్నారు. రాబోయే కాలంలో అమరావతి సర్వీస్ సెక్టార్ గా రూపాంతరం చెందబోతుందన్నారు. రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేసి ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గం కేంద్రంలో జాబ్ మేళాలు నిర్వహిస్తామని యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దెందుకు జనవరి 5వ తేదిన ఎంఎస్ఎంఈ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కేశినేని శివనాధ్ అన్నారు.

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ నిరుద్యోగ యువత వారికి ఎదురయ్యే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే జీవితంలో స్థిరపడగలుగుతారన్నారు. యువత తనున్నచోటే ఉద్యోగం పొందాలనే అపోహను విడనాడి అవకాశాలు ఉన్న చోటకే వెళ్ళి పని చేయగలనన్న మనో ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. జీవితంలో ఎదగాలంటే తాను ఎంచుకున్న కంఫర్ట్ జోన్ను విడనాడాల్సిన అవసరం ఉందన్నారు. యువత అభివృద్ధి చెందడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూసే యువత వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాను మంచి అవకాశంగా తీసుకోవాలన్నారు. మూడు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని అనూహ్యంగా నిరుద్యోగ యువత జాబ్ మేళాకు తరలిరావడం జరిగిందన్నారు. విప్రో, టాటా, పెనాసోనిక్, టెక్ మహేంద్ర, ఫస్ట్ సోర్స్, ఇసుజు, స్మార్ట్ బ్రైన్స్, వరుణ్ మోటార్స్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకు వంటి అనేక కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకురావడం అభినందనీయమన్నారు. త్వరలో జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరులలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఐదు సంవత్సరాలలో 25 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి పేదరికాన్ని నిర్మూలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ లు జిల్లాలో మెగా జాబ్ మేళాలను నిర్వహించి రాబోయే రోజులలో 20 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. పదవ తరగతి నుండి గ్రాడ్యుయేషన్ వరకు చదివిన ప్రతి ఒక్కరికి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశం లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని గద్దె రామ్మోహన్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని చిరుద్యోగిగా ప్రస్థానాన్ని మొదలు పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు యువత కృషి చేయాలన్నారు. ప్రముఖ కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించడం గొప్ప విషయమని యువతకు ఇదొక మంచి అవకాశమన్నారు. రానున్న రోజుల్లో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించనున్న తరుణంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో ఆర్డీవో కావూరి చైతన్య, డీఆర్డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, పొట్లూరి సాయి బాబా, ముమ్మానేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, టెక్ మహేంద్ర ప్రతినిధి లింగరాజు, స్పాన్ స్పేస్ టెక్నాలజీ ప్రతినిధి లక్ష్మి కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## డెకాయటట్ ఆపరేషన్స్ కు సహకారం అందించాలి

**లింగా నిర్ధారణ వివరాల తెలియడం సెక్స్ రేషన్ తగ్గడానికి కారణం కావచ్చు**

**స్కానింగ్ సెంటర్స్ తనిఖీల్లో లోపాలు మరో కారణం**

**- డి ఎమ్ హెచ్ వో కె వెంకటేశ్వర రావు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రతి స్కానింగ్ సెంటర్ లోనూ ఒపి రూమ్, రిజిస్ట్రేషన్ కౌంటర్, స్కానింగ్ రూమ్ బయట, లోపల గర్భ నిర్ధారణ పరీక్షలు నేరమన్న ఫ్లెక్సీలను ప్రముఖంగా ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె వెంకటేశ్వరరావు ఆదేశించారు.శనివారం ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ (ఐ యం. ఎ.) హాలు యందు డాక్టర్ కె. వెంకటేశ్వర రావు డిఎంహెచ్వో అధ్యక్షతన జిల్లాలోని ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు మరియు జిల్లాలోని గవర్నమెంట్ స్కానింగ్ సెంటర్స్ కు పీసీపీఎన్డిటి యాక్ట్ అమలు చేస్తున్న తీరు, సంస్థగత నిర్మాణం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ , గర్భస్థ నిర్ధారణ నిబంధనలకు మీరినటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జనాభా పెరుగుదల లో లింగ నిష్పత్తి లో వ్యత్యాసం కనిపిస్తున్న దృష్ట్యా ప్రతి స్కానింగ్ సెంటర్లో లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధం అనే బోర్లను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. రిజిస్టర్ స్కానింగ్ సెంటర్స్ నిర్దేశించిన విధంగా ఫారం ఎఫ్ లు ప్రతినెల ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని తెలియజేశారు. సమాజంలో జెండర్ లింగా నిష్పత్తి సమానత్వం యొక్క ప్రాముఖ్యత ను విస్మరిస్తూ, బాలికల ప్రాధాన్యత ను తెలియ చేశారు. వివిధ స్కానింగ్ సెంటర్స్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంలో, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకి ఆయా సందర్భాల్లో డెకాయట్ ఆపరేషన్స్ కు సహకారం అందించాలనీ కోరారు.లింగా నిర్ధారణ వివరాల తెలియడం సెక్స్ రేషన్ తగ్గడానికి కారణం కావచ్చు అన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ క్రమంలో స్కానింగ్ సెంటర్స్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. అధికారులు స్కానింగ్ సెంటర్స్ తనిఖీల్లో లోపాలు మరో కారణం అవుతోందని, కావున క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించే క్రమంలో బాధ్యతతో కూడిన సహకారం అందించాలని పేర్కొన్నారు. జెండర్ బేస్డ్ వైలెన్స్ ఎండ్ మెడికో లీగల్ కేర్ ఫర్ సూపర్వైజర్ వైలెన్స్ మీద స్కానింగ్ సెంటర్స్ కి ట్రైనింగ్ అందించడం జరిగింది..ట్రైనింగ్ నందు డాక్టర్ పి ఎస్ ఎల్ ప్రసన్న మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ యందు గర్భిణీ స్త్రీలు స్కానింగ్ చేసినప్పుడు వారికి గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు జరపరాదని లింగ నిర్ధారణ పరీక్షలు ఎక్కడైనా జరిగితే వాటికి భారతీయ శిక్షాస్మృతిలో 1994 యాక్ట్ ప్రకారం మొదటిసారి వారికి రూ.50 వేలు జరిమానా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించి వారికి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

ఇటువంటి లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీస్ సిబ్బంది , రెవిన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో డకాయట్ ఆపరేషన్స్ కి సహకరించాలని ఆమె కోరారు . ఈ యాక్ట్ ఉద్దేశాన్ని లాయర్ భయ్యి రాము వివరిస్తూ ప్రతి స్కానింగ్ సెంటర్ కి యాక్ట్ ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానా మరియు జైలు శిక్ష విధించబడుతుందని అవసరమైన మేరకు స్కానింగ్ సెంటర్ ని సీజ్ చేయడం , లైసెన్సు రద్దు చెయ్యడం జరుగుతుందని తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎమ్ హెచ్ వో డాక్టర్ సంధ్య మాట్లాడుతూ డకేఐటీ ఆపరేషన్లు జరిగి ఉన్నప్పుడు ఏదైనా స్కానింగ్ సెంటర్ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తొస్తే వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగరత్నం మాట్లాడుతూ ఫోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ నర్సమ్మ మాట్లాడుతూ బాలికలపై వివక్ష చూపరాదని ఆడపిలైన, మగపిల్లా వాడైన ఒక్కలా చూడాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సత్య కుమార్ నల్లూరి, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన

**- 4,800 మంది అభ్యర్థులు హాజరుకాగా 1,095 మందికి ఉద్యోగ అవకాశం.**

**- ప్రతి నియోజకవర్గం లో జాబ్ మేళాలు నిర్వహిస్తాం.**

**- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

నగరంలో నిర్వహించిన వికసిత్ భారత్ మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించిందని 4,800 మందికి పైగా నిరుద్యోగులు హాజరుకాగా వివిధ కంపెనీలు నిర్వహించిన మౌఖిక పరీక్షలో 1,095 మంది ఉద్యోగ అవకాశాలను పొందటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వికసిత్ భారత్ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పీబీ సిద్దార్థ పబ్లిక్ స్కూల్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళా ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ హాజరై నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాధ్ సహకారంతో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించిందన్నారు. మూడు వేల మంది నిరుద్యోగులు హాజరవుతారని అంచనా వేయడం జరిగిందన్నారు. అయితే 4800 మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాల కొరకు వారి పేర్లను నమోదుచేసుకున్నారని వారి విద్యార్హతలు పరిగణలోకి తీసుకొని కోరుకున్న కంపెనీలకు ప్రతిపాదించగా ఆయా కంపనీలు నిర్వహించిన మౌఖిక పరీక్షలలో సుమారు 1,095 మంది ఉద్యోగ అవకాశాలను సాధించారన్నారు. ఉద్యోగం పొందిన వారికి నెలకు కనిష్టంగా 15 వేల నుండి గరిష్టంగా 40 వేల వరకు జీతంతో పాటు ఇతర భత్యాలు చెల్లించేలా నియామకపు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. తద్వారా సంవత్సరానికి 2 లక్షల నుంచి 5 లక్షల వరకు జీతాన్ని పొందగలుగుతారన్నారు. 60 ప్రముఖ సంస్థలు ఉద్యోగాలకు మౌఖిక పరీక్షలు నిర్వహించారని ఇందులో స్మార్ట్ బ్రెయిన్స్ సంస్థలో 30, అభ్యరామ్ సొల్యూషన్స్ సంస్థ 25, విప్రో 10, సెంటిల్ ఇండియా 30, సుతేరంలాండ్ గ్లోబల్ సర్వీసెస్ 20, టెక్ మహేంద్ర 25, ఇసొంక్సపీరియెన్స్ 40, టారస్ సంస్థ 55, కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ 10, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ 25, మహేంద్ర ఫైనాన్స్ 40, యాక్సిస్ బ్యాంకు 10, క్యూస్ కార్పొరేషన్ 20, హెటిరో లాబ్స్ 15, అపోలో ఫార్మసీ 45, మెడ్ ప్లస్ 29, మేడిన్ తెర్మాల్ లిమిటెడ్ 15, ఎల్ అండ్ టి కంస్ట్రక్షన్స్ 45, ఇసుజు 36, అపెక్స్ సొల్యూషన్స్ 17, ఇండో మిమ్ 20, పెనాసోనిక్ 27, సేహోయం సమ్మిట్ 29, ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ 14, మహేంద్ర మెక్వెల్ 20, వరుణ్ మోటార్స్ 10, హెచ్ డీబీ ఫైనాన్సియల్ సర్వీసెస్ 25, కోస్టల్ ప్నిఉమాటిక్ ఏజెన్సీస్ 20, సీ ఎల్ ఆర్ ఫెసిలిటీస్ 15, జీయంఆర్ ఎయిర్ కార్గో 36, విజేత సూపర్ మార్కెట్ 20, పీవీపీ స్టాపింగ్ 20, హిప్ క్లౌడ్ 10, బ్లింకిట్ 20 ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఆయా సంస్థల యాజమాన్యానికి మేనేజ్ మెంట్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ అవకాశాలు పొందిన నిరుద్యోగులు కష్టపడి పనిచేసి సంస్థకు మంచిపేరు తీసుకురావడంతో పాటు భవిష్యత్తులో పది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# ఉద్యోగస్తులు పారదర్శకంగా పనిచేయాలి

## శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజా భూమి, కామవరపుకోట



ఉద్యోగస్తులు పారదర్శకంగా పనిచేయాలని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ అన్నారు. కామవరపుకోట మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరము నందు మండల పరిషత్ అధ్యక్షులు మేడవరపు వెంకట సత్య ఛాయా విజయలక్ష్మి వారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశము నిర్వహించారు. సదరు సమావేశమునకు చింతలపూడి నియోజకవర్గ శాశనసభ్యులు సొంగ రోషన్ కుమార్ , జడ్పిటిసి సభ్యులు కడిమి రమేష్ , వైస్ ఎంపీపీ కనికెళ్ళ రత్నకుమారి , అందరూ సర్పంచులు, అందరూ ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శులు, మరియు మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా జరుగుతున్న ఎమ్మెల్యే సిబిఆర్ మెగా క్రీడా పోటీలు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



పోలవరం శాసనసభ్యులు చర్రి బాలరాజు జన్మదినాన్ని పరిష్కరించుకుని ప్రారంభించిన మెగా క్రీడా పోటీలు నిర్విరామంగా అటహాసంగా జరుగుతున్నాయి. క్రికెట్, వాలీబాల్ విభాగాలలో క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు క్రీడలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జనవరి 8వ తేదీన పుట్టినరోజు పురస్కరించుకొని బహుమతి అందజేస్తారు... ఎంతో ఉత్సాహంగా పోలవరం నియోజకవర్గం మండలం యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్క్ ఆర్డర్లు తయారు చేయండి

ప్రజాభూమి,పోలవరం




పోలవరం మండల ప్రజాపరిషత్ కేంద్రా కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. ప్రభుత్వ సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులతో వారితో సమీక్షా జరిపి పెండింగ్ ఉన్న వర్కుని త్వరితగతిన బడ్జెట్ ఉంటే కంప్లీట్ చెయ్యాలనిఆదేశించారు.మిగిలిన వర్కులు సంబందించిన రికార్డు ఇవ్వవలసింది గా అధికారులను ఆదేశించారు .నా సాయశక్తుల సీఎం గారిని, డిప్యూటీ సీఎం కి ఏజెన్సీ అవసరాల తెలియపరిచి మన నియోజకవర్గానికి ఫండ్స్ వచ్చేలా కృషిచేస్తానని అన్నారు.అధికారులు మరియు ప్రజాప్రతినిధులు నాయకులు మనమందరం ఒక కుటుంబంల కలిసి పనిచేద్దాం... మన నియోజకవర్గాని మంచి అభివృద్ధి వైపు నడుపుదాం అని తెలియజేసారు. జనసేన అధికార ప్రతినిధి గద్ద మణుగుల రవికుమార్, స్థానిక ప్రజాప్రతితులు, అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయం కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాభూమి, వేలేరుపాడు




బుట్టాయిగూడెం మండలంలో నూతనంగా నిర్మించిన సిపిఐ పార్టీ కార్యాలయాన్ని కూల్చిన వారిని కఠినంగా శిక్షించాలని వేలేరుపాడు మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బాడిశ రాము మాట్లాడుతూ, పేద ప్రజలకు అండగా ఉండే దేవాలయంతో సమానమైన పార్టీ కార్యాలయాన్ని కూల్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. పేదలు, కార్మికులు పక్షాన పోరాటాలు చేస్తూ ప్రజలకు భరోసానిస్తున్న సిపిఐని చూసి ఓర్వలేక కొంతమంది కావాలని ఆ చర్యకు పూనుకున్నారని అన్నారు. అధికారులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయటం సమంజసం కాదన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇష్టానుసారమైన రీతిలో వ్యవహరించారన్నారు. అనేక రోజులుగా పార్టీ కార్యాలయం నిర్మాణం జరుగుతుంటే అప్పుడు ఆపకుండా పూర్తయిన తర్వాత కూల్చడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి బాధ్యులను శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, బుట్టాయిగూడెం మండల కార్యదర్శి కారం ధారయ్య, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, కరటం వెంకటేశ్వర్లు, పిట్టా వీరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర మధు . బంధం నాగేశ్వరావు . పేర్ల వెంకటేశ్వరావు తాటి దుర్గారావు సోడే ప్రసాద్, మడకం దుర్గారావు కరక ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తీవ్ర అస్వస్థతకు గురై డిల్లిలో ఎయిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విఆర్ పురం వద్ద చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పరమపదించడం దేశానికి తీరనిలోటనీ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సయ్యద్ సర్పరాజు, కడుపు (క్రాంతి ) సత్య నారాయణ, మాజీ జడ్పీటీసీ ముత్యాలరామారావు, అండి మేని లీల కృష్ణ నాగేంద్ర ప్రసాద్, కుంజా రమేష్, మడకం జానయ్య, తెల్లం సాయి బాబు, కుంజా దుర్గ రావు, కారం దేవరాజు, కుంజ గాంధీ, ప్రసాద్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు బియ్యం, సబ్బులు పంపిణీ చేసిన కృష్ణార్జునఫౌండేషన్ అధ్యక్షుడు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం



కూనవరం మండలం, భీమవరం గ్రామంలో, "కృష్ణార్జునఫౌండేషన్ ' అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జున రావు" వృద్ధుల'కు బియ్యం, సబ్బులను శనివారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన వృద్ధులలో 'బండి ముత్యాలు "అనే వృద్ధురాలు మాట్లాడుతూ... "మాకు ప్రతినెలా బియ్యం, నిత్యవసర వస్తువులు కాకునూరు కృష్ణార్జున రావు ఇస్తున్నారనీ, అలాగే ఒక వృద్ధులకే పరిమితం కాకుండా ఎవరికి ఎటువంటి ఆపద కలిగిన ముందుగా స్పందించి నేనున్నాను అంటూ వారికి 'ఆర్థిక సహాయం' చేస్తూ ఉంటారనీ, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా ఎన్నో చేయాలని మేమ%శీ%దరం ఆశీర్వదిస్తున్నామని' అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రిషిత్, నందకిషోర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వ సభ సమావేశం-ప్రజా ప్రతినిధులు గైర్హాజరు

## అధికారుల వద్ద సమాచారం లేదు
## కోరం అవడానికి కనా కష్టమైంది

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షులు కోర్స పోసమ్మ అధ్యక్షతన ఎంపీడీవో కె .వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది. ఏజెన్సీ గిరిజనులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది.పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు రాక,వచ్చిన వారితోనే సమావేశాన్ని తూ తూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకు న్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలలకు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపో వడం పలువురిని విస్మయానికి గురి చేసింది.మండల సరసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలను వివరించే వారు లేరని,అధికారులు ఆడిందే ఆట-పాడిందే పాటగా మారింద్ది . వచ్చిన కొద్దిమందిలో కూడా అరకొర సమాచారంతోనే వచ్చారు.మండల సర్వసభ్య సమావేశంలో మండల సమస్యలపై కానీ అభివృద్ధి పై కానీ సమగ్రంగా చర్చ జరిగిన దాఖలాలు లేలు .మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరిగినవి,జరుగుతున్నాయో మండల ప్రజలకు తెలియదు.సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులకు,వచ్చిన నిధులపై ఖర్చు అయిన తీరుపై సమావేశంలో ఇప్పటివరకు ఎవరూ అడిగి చర్చకు దారి తీసిన దాఖలాలు కనిపించడం లేదు .దీనివల్ల సర్వసభ్య సమావేశం ప్రతిసారి నామమాత్రంగానే జరుగుతుంది.మండల సర్వసభ్య సమావేశంలో కొందరు అధికారులు మాత్రమే సమావేశం ఏర్పాటు చేసుకొని వారు మాత్రమే నామమాత్రంగా వివరాలు చెప్పుకొని గంట సమయంలోనే సమావేశం ముగించు కుంటున్న పరిస్థితులు మండలంలో నెలకొన్నాయి. ఇప్పటివరకు జరిగిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలు అవి అమలు అయిన తీరు ఎవరికి తెలియవు.ఈ సమావేశంలో సమస్యలపై చర్చకు దారి తీసే నాయకులే మండలంలో కరువయ్యారు. గ్రామపంచాయతీ గురించి సర్పంచులు ఎంపీటీసీలు కానీ చర్చించే ప్రస్తావన కొరవడితే,మండల పరిషత్ లోని అభివృద్ధి నిధుల గురించి చేసే పనుల గురించి సర్పంచులు అడిగే ప్రస్తావన లేదు.దీంతో మండలంలో అభివృద్ధి ఎక్కడ జరుగుతుందో ఎవరికి తెలిసే పరిస్థితి లేదు.కాబట్టి ఇప్పటికైనా మండల సర్వసభ్య సమావేశాన్ని పటిష్టంగా ఏర్పాటు చేసి మండలంలో వివిధ శాఖలు పనిచేస్తున్న తీరు,వాటి అభివృద్ధి, వచ్చిన నిధులపై సమగ్రమైన చర్చ జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు.కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో ఎంపిపి ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి కోరం అవడానికి గగనమైంది. జిల్లా పరిషత్ సీఈఓ ఆదేశానుసారం 9 ఎంపీటీసీలు గాను, ఎంపీపీ తో పాటు మరో ఇరువురి ఎంపీటీసీలతో మామ అన్నారు. చిన్నాచితక విషయాలు అడగటానికి పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శీను మాత్రం ప్రయత్నించారు. వైసిపి ఎంపీటీసీలు రాకపోవడంపై సర్వ త్ర చర్చ ప్రారంభమైంది.

# చింతలపూడి నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

ప్రజాభూమి, చింతలపూడి



చింతలపూడి నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన దాడులు నిర్వహిస్తున్నామని సి ఐ పి అశోక్ చెప్పారు.ప్రోహిబిషన్ %ಡ% ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ,ఏలూరు, అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ కె.నాగ ప్రభుకుమార్ ,ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %ಡ% ఎక్సైజ్ ఏలూరు జిల్లా వారి ఆదేశాలు ప్రకారం నవోదయం 2.0. కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రోహిబిషన్ %ಡ% ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాల పై దాడులు నిర్వహించగా నాగిరెడ్డిగూడెం గ్రామమునకు చెందిన వడిత కృష్ణ అను వ్యక్తిని , వడిత రాధ , దారవత్ అరుణా సబావత్ పద్మ అను మహిళలను నుండి (10) నాటు సారాయిను స్వాధీన పరచి , మరియు సంబంధించిన నాటు సారాయి తయారీకి పనికి వచ్చే పులిసిన బెల్లపు ఊట ప్లాస్టిక్ డ్రమ్ములలో నిల్వ ఉంచిన సుమారు (600) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను కనుగొనగా మరియు ఊరు శివారు అటవీ ప్రాంతం ప్రదేశము (1400) లీటర్లు పులిసిన బెల్లపు ఊట కనిపించగా దానిని పూర్తిగా ధ్వంసం చేసి సదరు నిందుతలు పై మరియు ఇస్లావతు మానస అను మహిళకు సంభందించిన బెల్లపు ఊట లభ్యమైన విషయము లో స్థానిక ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి నందు పరారీ కేసు నమోదు చేయడమైనది. చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామములో నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా నాటు సారాయి రహిత గ్రామముగా గ్రామ సచివాలయం వద్ద ప్రాజులు నాటు సారాయి తయారీదారులు / అమ్మకాలు చేయువారు గురించి ఫిర్యాదులు చేయుటకు టోల్ ఫ్రీ నెంబర్ 14405 తో కూడిన ఫ్లెక్సీలను అందుబాటు లో పోలీసు,ఎక్సైజ్ , రెవెన్యూ అధికారులు సమక్షములో ఉంచినారు.ఈ దాడులలో డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు,ఏ ఈ ఎస్ ఏలూరు, ఎన్ఫోర్స్మెంట్, ఎన్ఫోర్స్మెంట్ ఇనస్పెక్టర్ బొగేశ్వరావు, ఫణి కుమార్, భీమడోలు సీఐ, సత్యనారాయణ, ఏలూరు సీఐ కె.ధనరాజ్,సీఐ ఆర్.సత్యవతి,ఆరిఫ్, పోలీసు సీఐ/ఎస్.ఐ చింతల పూడి, పోలీసు ఎస్.ఐ.ధర్మాజీ గూడెం, స్థానిక చింతల పూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి. ఎల్.నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడివరం, అన్నవరం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచనల మేరకు, మండలంలోని రేఖపల్లి పంచాయితీ ఉమ్మడివరం గ్రామంలో ఉదయం : 09 గం " నుండి 01 : 00 గంట వరకు, మధ్యహ్నం 01 : 00 గం " నుండి సాయంత్రం 5: 00 గం" వరకు అన్నవరం గ్రామం లో మీ భూమి మీ హక్కు రెవిన్యూ సదస్సు లను అధికారులు నిర్వహించారు. ఈ రెండు గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సు ల్లో 20 సం " రాల పై నుండి సాగుసేస్తున్న అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయుట గురించి, కొత్త పెన్షన్స్ , కొత్త రేషన్ కార్డులు గురించి, అటవీ హక్కుల భూమి పట్టాల గురించి, లేటు డెత్తులు , ఎఫ్ఎంసి సర్టిఫికెట్స్ సమస్యల గురించి, గ్రామ సభలో దరఖాస్తులను అధికారులకు స్థానిక ప్రజలు సమర్పించారు. ఈ రెవెన్యూ సదస్సులో తాసిల్దార్, తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు , నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరాక సూర్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హౌసింగ్ లే అవుట్ మౌలిక సదుపాయాలు కల్పించాలి

## - కలెక్టరు ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు



ప్రభుత్వ లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించడం కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.శనివారం సాయంత్రం కొవ్వూరు స్పెక్ లేఅవుట్ లో ప్రభుత్వం పంపిణి చేసిన ఇండ్ల స్థలాలలో గృహా నిర్మాణ పనులు చేపట్టడం, లే అవుట్ లో మౌలిక సదుపాయాలు పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం అందచేస్తున్న ఆర్థిక చేయూత నివ్వడం తో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు అదనపు ఋణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని అన్నారు. ఆమేరకు బ్యాంకర్ల తో మాట్లాడడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వ లే అవుట్ లో నీటి వసతి, రహదారులు, శానిటేషన్ నిర్వహణ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కలెక్టరు వెంట ఆర్డీవో రాణి సుస్మిత, హౌసింగ్ ఇన్చార్జి పిడి, కే ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఎస్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబరు 30 న రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో జాబ్ మేళా

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజానగరం నియోజకవర్గం లోని ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో ఈ నెల 30వ తేదీన " జాబ్ మేళ" నిర్వహించ నున్నట్లు జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళ్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 3 ప్రముఖ కంపనీలు హాజరుకానున్నట్లు తెలిపారు. వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి ఐ టి ఐ, డిప్లొమా , బి టెక్,యం బి ఎ, బి/యం /డి ఫార్మసీ , డిగ్రీ, ఇంటర్ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని ఆయన వివరించారు. ఆ రోజున నిర్వహించే " జాబ్ మేళా" కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి , తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https:// naipunyam. ap.gov. in/user-registration నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు " జాబ్ మేళా" కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో, సిద్ధపడి ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం రాజానగరం వద్దకు రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పేరుమాళ్, జిల్లా ఉపాధి సంస్థ అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకంమహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, మరియు అమ్మకాలకు సంబంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్ మార్కెట్‌ను కాకినాడ నగరంలో శనివారం ఉదయం ప్రారంభించారు. కాకినాడ నగరంలోని రిజర్వ్ పోలీసు లైన్ సమీపంలోని ఉన్న ఓల్డ్ మీ సేవ కేంద్రంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహా యక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. ఈ ప్రదర్శనను టీపీఆర్వో కె.శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మెప్మా సీఓలు, సెల్లర్ పాయింట్ డీఆర్పీ అమృత కల్యాణి, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో పలు ఉత్పత్తులను ప్రదర్శిం చారు. నగర ప్రజలు ఈ అర్బన్ మార్కెట్‌ను సందర్శించి మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

# ఏలేశ్వరం బిజెపి పట్టణ అధ్యక్షుడిగా పైల అయ్యప్ప

**ఎన్నికల అధికారి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు వెల్లడి.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణం బిజెపి అధ్యక్షునిగా పైల అయ్యప్ప నూతనంగా నియామకం జరిగినట్లు ఎన్నికల అధికారి ఉమ్మడి వెంకట్రావు శనివారం తెలిపారు. ఈ అధ్యక్ష ఎన్నికల లో భాగంగా ముగ్గురు అభ్యర్థులు అధ్యక్ష స్థానానికి నిలబడడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ ముగ్గురు అభ్యర్థులలో పైల అయ్యప్ప , చింతల. పాండవులు , రౌతు వెంకన్న బాబు అనే ముగ్గురు అభ్యర్థులు నామినేషన్స్ దాఖలు చేయగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ తమ నామిషన్స్ ఉప సంహరించుకున్నారు. అంతిమంగా పైల. అయ్యప్పను అధ్యక్షునిగా ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగిందని ఏలేశ్వరం టౌన్ రిటర్నింగ్ ఆఫీసర్ ఉమ్మిడి. వెంకట్రావు జిల్లా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కామినేని. జయ శ్రీ లు తెలిపారు. ఈ ఎన్నికల కార్యక్రమం లో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ మట్టా. మంగరాజు ఏలేశ్వరం టౌన్ ఎలక్షన్ అబ్జర్వర్ సింగిలిదేవి సత్తిరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికైన ధ్రువీకరణ పత్రం ఇచ్చి ఏలేశ్వరం టౌన్ అధ్యక్షునిగా పైల అయ్యప్ప ఎన్నికైనట్లు ఉమ్మిడి. వెంకట్రావు తెలిపారు ఈ కార్యక్రమం లో బి జె పి యువ నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా అయ్యప్పన్ని పలువురు బిజెపి కార్యకర్తలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏలేశ్వరం హెూండా షోరూం లో విద్యార్థులచే ఇండస్ట్రీయల్ ఒకేషనల్ విజిట్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




స్థానిక హెూండా షోరూం లో ఒకేషనల్ ఆటోమోటివ్ ట్రేడ్ విభాగం లో ఒకేషనల్ ట్రైనర్ బి మహేష్ ఆధ్వర్యంలో ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు శనివారం నిర్వహించారు. ఏలేశ్వరం హెూండా షో రూంలో ఇండస్ట్రియల్ విజిట్ ను 9 వ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసారు .ఈ కార్యక్రమం లో ఉపాధ్యయులు వెన్న శ్రీనివాసరావు, ఎం చిన్నబాబు, ఎం లోవ ప్రసాద్, దలె వెంకట రమణ , డి.శివాజీ విద్యార్థులతో పాల్గొని ఒకేషనల్ కోర్సు పై శిక్షణ ఇచ్చారు.

# పుష్కర కల సాకారం చేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిదే పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల

ప్రజా భూమి తుని



పుష్కర జలాలను మెట్ట ప్రాంతానికి తరలించిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిదేనని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు.పుష్కర ఎత్తిపోతల ఆయకట్టు చైర్మన్ గా ఎన్నికయిన అడబాల భాస్కర రావు మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ అప్పలరాజు తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు ఆనాడు మెట్టు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో మెట్ట ప్రాంత ప్రజా ప్రజానిధులందరి సమిష్టి కృషితో పుష్కర పుట్టింది న్నారు.ఈకార్యక్రమంలోయనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్ ఇనుగంటి సత్యనారాయణ కొయ్యా శ్రీను, పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

# న్యూ ఇయర్ వేడుకల ఏర్పాట్లును సమీక్షించిన యనమల పార్టీ నేతలకు దిశానిర్దేశం

ప్రజా భూమి తుని



న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కు తుని పట్టణం సర్వం సిద్ధమవు తుంది.తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో తుని సాయి వేదిక ఫంక్షన్ హాలువద్ద నిర్వహించే నూతన సంవత్సరం వేడుకల ఏర్పాట్లు జోరందు కున్నాయి. ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో వద్ద సీనియర్ నేతలతో కలిసి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఏర్పాట్లను సమీక్షించారు.భారీ స్థాయిలో అభిమానులు కార్యకర్తలు తరలివస్తారనిఅందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో యనమల రాజేష్, చింతనిడి అబ్బాయి, మోత్కూరి వెంకటేష్, సుర్ల లోవరాజు, ఇను గంటి సత్యనారయణ, కొయ్య శ్రీను, కొయ్య కేశవా, కొయ్య సూరిబాబు , గంటల సత్య నారయణ, పోలిశెట్టి రామలింగేశ్వరరావు,అరిగేల నరసింహా మూర్తి, గాంధీ పాల్గొన్నారు

# రైతు సమస్యలు పరిష్కార వేదికే రెవెన్యూ సదస్సులు!

**కాజులూరు తహసిల్దార్ శివకుమార్**

పజాభూమి, రామచంద్రపురం.




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహింస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సులు రైతు సమస్యలు పరిష్కార వేదికగా ఉపయోగపడతాయని రైతులు సదస్సును వినియోగించు కోవాలని కాజులూరు తహసిల్దార్ ఎల్ శివకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు . ఈ సదస్సులో తహసిల్దార్ శివకుమార్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూసమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులను గ్రామసభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ముందుగా రెవెన్యూ సిబ్బంది, కూటమి నేతలతో గ్రామంలో పలుచోట్ల పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సులో ఎక్స్టెన్షన్ వేరేషన్ కి ఒకటి, ఆధార్లో పేరు మార్పుకి ఒకటి, ఆధార్లో నెంబరు మార్పు కోసం మరొకటి, సబ్ డివిజన్ కోసం నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు తెలియజేశారు . రెవిన్యూ సదస్సులలోగ్రామ సర్పంచ్ , పెంకే సత్యనారాయణ,ఎండోమెంట్ ఇవో మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవిన్యూ అధికారులుగ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు

# వైకాపా పై నిప్పులు చెరిగిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య

ప్రజాభూమి తుని



ఆంధ్ర ప్రదేశ్ ప్రజల నెత్తిన లక్షా పాతిక వేల కోట్లకు పైగా విద్యుత్ భారం మోపిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపు ఇవ్వడంపై ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య నిప్పులు చెరిగారు విద్యుత్ భారాల పాపం నీది కదా అని ప్రశ్నించిన ప్రభుత్వ విఫ్ 2014లో 22.5 విలియన్ యూనిట్లు లోటుతో ప్రారంభమైన చంద్రబాబు పాలన విజన్ తో ముందుకు సాగి 2019నాటికి మిగులు విద్యుత్ తో జగన్ రెడ్డి చేతిలో పెడితే నీ అవినీతి,కక్షపూరిత పాలన నిర్వాకం వల్ల విద్యుత్ రంగం కుదేల్ అయిన విషయం వాస్తవం కాదా అని యనమల దివ్య ప్రశ్నించారు.నీవు నీ పార్టీ కార్యకర్తలు ధర్నాల పేరిట రోడ్డెక్కినా చార్జీల పెంపు పాపం ఎవరిదో ప్రజలందరికీ తెలుస్సని ఎమ్మెల్యే యనమల దివ్య పేర్కొన్నారు.విద్యుత్ రంగాన్ని పీకల లోతు నష్టాల రొంపిలోకి దింపిన జగన్ రెడ్డి తన అసమర్ధ పాలనను కప్పిపుచ్చుకునేందుకే జగన్నాలాడుతున్నారని ఆమె ఎద్దేవా చేసారు.మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించిన వైకాపా ఐదేళ్లలో 10 సార్లు చార్జీలు వడ్డనతో ప్రజలపై నెత్తిన 32వేల కోట్ల భారం మోపిందని గణాంకాలతో యనమల దివ్య పేర్కొన్నారు.జగన్ రెడ్డి విధ్వంసకర పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్ పై జరిగిన దాడి జగమెరిగిన సత్యమని, చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దు చేసిన వైకాపా నిర్వాకం వల్ల 7వేల మెగావాట్లు తక్కువ రేటుకు వచ్చే విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రం కోల్పోయిందన్నారు. కక్షపూరితంగా వ్యవహరించకుండా ఉండిఉంటే మైలవరం సోలార్ ప్లాంట్ వారి అనుభవంతో మరో పది వేల మెగావాట్ల ప్లాంట్ ఇప్పటికే ఉత్పత్తి అందుబాటులోకి వచ్చేదని యనమల దివ్య అన్నారు సోలార్ ప్లాంట్ ను ప్రోత్సహించి ఉండి ఉంటే రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉపాధి కలిగేదని, అంతే కాకుండా మిగులు విద్యుత్తో ఇతర రాష్ట్రాలకు అమ్ముకునే స్థాయికి ఏపీ ఎగబడేదని ప్రభుత్వ విఫ్ దివ్య పేర్కోన్నారు. పోలవరం జూలై విద్యుత్ కేంద్రాన్ని 2021 నాటికి పూర్తి చేయకపోవడం వల్ల 4737 కోట్లు నష్టాన్ని జగన్ రెడ్డి తెచ్చి పెట్టారని యనమల దివ్య మండిపడ్డారు.అన్నింటా అవినీతితో రాజ్యమేలిన జగన్ రెడ్డి కోటరీ కూడ విద్యుత్ కష్టాలకు భాగ స్వాములని ఆరోపించిన ఆమె జెన్ కో కు విజయిసాయిరెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గు వల్ల ఆప్లాంట్ ఉత్పత్తి తగ్గి పోయిందన్నారు. కృష్ణపట్నం, వీటీపీఎస్ లను సకాలంలో ప్రారంభించకుండా మోకాలడ్డిన వైకాపా విద్యుత్ కొరతను సృష్టించి కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి 2700 కోట్ల నష్టాన్ని ప్రభుత్వానికి అంట కట్టారని యనమల దివ్య ఆరోపించారు విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కొత్తగా ఒక విద్యుత్ ప్లాంట్ ను కూడా నిర్మించలేకపోయారని ఆమె అన్నారు కూకట్ పల్లిలో హిందూజాలకు చెందిన 10 ఎకరాల భూమిని జగన్ బినామీలు కొట్టేసి అందుకు బదులుగా విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా ఈఆర్సి వద్దన్నా 1400 కోట్లను హిందూజాలకు జగన్ ప్రభుత్వం ధారాధత్తం చేసిందని యనమల దివ్య మండిపడ్డారు. అదిక వడ్డీ రేట్ల వల్ల పదివేల ఎనిమిది వందల తొంబై రెండు కోట్లు నష్టం సంభవించిందన్నారు. ఇలా విద్యుత్ రంగాన్ని అతలాకుతలం చేసిన జగన్ రెడ్డి రోడ్డెక్కి ధర్నాల చేయడం సిగ్గు చేటని యనమల దివ్య అన్నారు. ఇన్ని కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని అభివృద్ధి పరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ ఎస్టీ కొన్ని బీసీ కుల వృత్తుల దారులకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని అదే విధంగా ఆక్వా రైతులకు రూపాయి 50 పైసలకే విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని యనమల దివ్య వివరించారు

# హిందువులుకు అందరూ ఆత్మీయ బంధువులే!

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం






కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో సూర్యో రాయ విద్యా గ్రంధాలయంలో ఈరోజు హిందువులకు అందరూ ఆత్మీయ బంధువులే ప్రపంచంలో ఉన్న ప్రతి జీవి, ప్రతి మనిషి హిందువులకు ఆత్మీయ బంధువులే అని సమరసత సేవా ఫౌండేషన్ ప్రాంత పెద్దలు శివ రామ కృష్ణయ్య అన్నారు.

పిఠాపురం శ్రీ సూర్య రాయ గ్రంధాలయ భవనంలో జిల్లా సహ కన్వీనర్ కంబాల నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కొంత మందికి సనాతన ధర్మం అర్ధం కాక అపార్ధాలుతో మాతృ దేశాన్ని, మాతృ భాషను ప్రేమించ లేక పోతున్నారని ,జాతీయ జెండాను, జాతీయ గీతాన్ని గౌరవించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఎవరు ఎలా ఉన్నప్పటికీ అందరూ మనకు ఆత్మీయ బంధువులే అని మరో సారి తెలిపారు.హైందవ శంఖారావం సభను విజయవంతం చేయడానికి సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామానికి తిరుగుతూ లక్షలాది మందిని తరలించే ప్రయత్నం చేస్తుందని ఆర్ ఎస్ ఎస్ గోదావరి విభాగ వ్యవస్థాపక ప్రముఖ పెమ్మసాని రామ చంద్రరావు తెలిపారు. ధర్మం కోసం, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానీయుల స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పని చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి జోన్ ప్రభారి నందూరి కృష్ణ పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తోట జగన్నాథం, జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, మహిళా విభాగం ప్రముఖ అదట్రా వరహాలు బాబు, జిల్లా పరియోజన సహా ప్రముఖ చత్ర పతి శివాజీ, జిల్లా మహిళా సహ కన్వీనర్ వాసం శెట్టి సూర్యవతి, ఖండ ధర్మ ప్రచారకులు, మండల కన్వీనర్లు సహ కన్వీనర్లు మహిళా కన్వీనర్లు సహ కన్వీనర్లు పాల్గొన్నారు.

# రమణయ్యపేట జే అన్నవరం ఆర్ అండ్ బి రహదారిని పరిశీలించిన అధికారులు

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం రమణయ్యపేట, జే అన్నవరం రహదారిని ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లా తో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నూతన ఏడాదిలో నియోజకవర్గ వ్యాప్తంగా రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. ముఖ్యంగా రమణయ్యపేట , జే అన్నవరం రహదారి ధ్వంసం కావడంతో ఏజెన్సీ ముఖద్వారం ఏలేశ్వరం రావడానికి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ ఆర్ అండ్ బి రహదారి పునర్నిర్మాణ పనులు వేగవంతం చేసి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నామన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు ఈ స్థాయిలో ధ్వంసం అయ్యాయని సత్యప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి టిడిపి నాయకులు భోదిరెడ్డి గోపాలకృష్ణ అలమండ చలమయ్య మూది నారాయణస్వామి వైభోగుల సుబ్బారావు బ్యాంకు సుబ్బరాజు చిక్కాల లక్ష్మణరావు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామం కి చెందిన నూకలమంతి వెంకటరమణ అమ్మ నూకలమంతి నూకరత్నం ఇటీవలే స్వర్గస్తులైనరు. ఈ రోజు నూకలమంతి దశ దిన కర్మ కార్యక్రమం కి హాజరయ్యి వారి కుటుంబాన్ని పరామర్శిచి తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమం లో మండపాక శివ, మండపాక రాజు, మద్రి సాయి బాబా, కాయల మణికంఠ ఇతరులు పాల్గొన్నారు.

# సారా బట్టి పై పోలీసులు దాడి

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా SP విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట మండలంలో ఈరోజు నాటు సారా గురించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. జగ్గంపేట CI YRK కు రాబడిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై శ్రీ రఘునందన్ రావు గారు ఆయన సిబ్బందితో మల్లిశా ల నుండి తిరుమలాయ పురం వెళు ్ళ దారిలో ఒక లైవ్ నాటు సారా బట్టి ని ధ్వంసం సేసి మల్లిశాల కు చెందిన నాగేశ్వరావు అను ఆసామిని 20 లీటర్ల నాటు సారాతో అరెస్ట్ చేసి 400 లీటర్ల వాస్ ను ధ్వంసం చేయడం జరిగింది. కేసు నమోదు చేసి కోర్టులో నిందితుని ప్రొడ్యూస్ చేయగా గౌరవ పెద్దాపురం కోర్టు వారు అతనికి 14 రోజులు రిమాండ్ విధించగా అతని పెద్దాపురం సబ్ జైల్లో వశపరచడం జరిగింది.



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వొమ్మి రఘురాం

ప్రజా భూమి జగ్గంపేట

TV5 రిపోర్టర్ వడ్డి సుధాకర్ వారి నాన్న శుక్రవారం సాయంత్రం స్వర్గస్తుల య్యారు వారి భౌతిక కాయా న్ని ఈరోజు సంద ర్శించి నివాళులు అర్పించి, సుధా కర్ కుటుం బాన్ని పరామర్శించిన YSR కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒమ్మి రఘురామ్

# రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు సత్కారం

ప్రజా భూమి జగ్గంపేట



రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కొత్త కొండబాబుకు శుభాకాంక్షలు వెల్లువ కొనసాగుతూనే ఉంది శనివారం స్థానిక మెయిన్ రోడ్ లోగల న్యూ బాలాజీ జ్యువెలర్స్ షాపు వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు) ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సోషల్ మీడియా చైర్మెన్, ర్యాలీ ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు మానేపల్లి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కొండబాబు ను ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ పదవి ఇస్తే ఆ పదవికి వన్నెతెచ్చే నాయకుడు కొండబాబు అని ఆయన పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ ఉంటారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం జాయింట్ సెక్రెటరీ మానేపల్లి వీర్రాజు గుప్తా, మానేపల్లి నా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా తోరాటి వెంకన్న

ప్రజా భూమి గండేపల్లి.

భారతీయ జనతా పార్టీ గండేపల్లి మండల పార్టీ అధ్యక్షుడి గా ఉప్పలపాడు గ్రామానికి చెందిన తోరాటి వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకుడు పైడా భవానీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, జగ్గంపేట అసెంబ్లీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ, ఏఆర్వో కామినేని జయశ్రీ, ఆర్ ఓ బి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు.బీజేపీ సంస్థ గత ఎన్నికల లో తోరాటి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గండేపల్లి మండల కూటమి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కోన సురేష్,బూత్ అధ్యక్షులు, పాల్గొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# రైతు సమస్యలు పరిష్కారం వేదిక రెవెన్యూ సదస్సులు!
## - రామచంద్రపురం ఆర్డీవో అఖిల




ప్రజాభూమి, రామచంద్రపురం.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ సదస్సులు రైతు సమస్యలు పరిష్కార వేదికగా ఉపయోగపడతాయని రైతులు సదస్సును వినియోగించుకోవాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామంలో స్థానిక సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆర్డీవో దేవరకొండ అఖిల , తహసిల్దార్ ఎం .సావిత్రి పాల్గొన్నారు. సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రీసర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు సిసిఆర్సి కార్డులు అన్ని రకాల భూసమస్యలు పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన పట్టాదారులను గుర్తించి మ్యుటేషన్ చేయించడం, భూ ఆక్రమణలు, జాయింట్ ఎల్ పి ఎం సబ్ డివిజన్లో టైటిల్ డీడ్ సమస్యలపై రైతులు నుండి దరఖాస్తులను గ్రామసభల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ముందుగా రెవెన్యూ సిబ్బంది, కూటమి నేతలతో గ్రామంలో పలుచోట్ల పర్యటించి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అలాగే రైతులు భూసమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి సభకు విచ్చేసిన అధికారులు విఆర్ఓ సత్తిబాబుకు అదేశాలు జారీ చేశారు. మండల డిప్యూటీ తహశీల్దార్ ఎమ్.చంద్రశేఖర్, ఎంపీటీసీ యర్నం దేవి,ఉప సర్పంచ్ నీలం భవాని,వార్డ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది,గ్రామ రెవిన్యూ సిబ్బంది, రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆర్డీఓ అఖిల,ఎంఆర్ఓ సావిత్రి లకు స్వాగతంపలికి పూలబొకే అందజేసి దుశ్శాలువాలతో సత్కరించారు.

# 8, 29 వ వార్డు వైసీపీ వార్డ్ ఇంచార్జ్ల నియామకం




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక 8,29వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలుగా చల్లా వెంకట సత్య పద్మజ, సేపేని మునీశ్వర్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ పార్లమెంట్ సభ్యులు, అధ్యక్షులు మార్గాని భరత్ రామ్ ఆదేశాల మేరకు శనివారం పార్టీ సిటీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

# విలేఖరి దేవానందం కుటుంబానికి మంత్రి పరామర్శ!




ప్రజాభూమి ,రామచంద్రపురం.

మాతృవియోగంతో ఉన్న ప్రజాశక్తి విలేకరి చొప్పెల్ల దేవానందం కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ ,తదితరులు పరామర్శించారు. ఈ మేరకు శనివారం ద్రాక్షారామంలో ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.దేవానంద్ తల్లి చొప్పెల్ల సీతమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. కాగా శనివారం వీరి తోపాటు హైకోర్టు న్యాయవాది కర్రీ గనీ రెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు చిన్నం వీర రెడ్డి, ఎంపీపీ అమ్మకి ఎంపీపీ అంబటి భవాని, కే గంగవరం ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, మాజీ ఎంపీపీ, రాజశేఖర్, సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు రవికుమార్, బీసీ సంఘం నాయకులు వాసంశెట్టి శ్యామ్, పత్రికా సంఘం నాయకులు విత్తనాల శ్రీనివాస, బోడపాటి ప్రసాద్, నరాల రాధాకృష్ణ, నరాల త్రిమూర్తులు, గొడవర్తి రాయుడు, కేసన గంగరాజు,పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు ఆ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు

# పొరుగు సేవలు విధానంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టు భర్తీ
## దరఖాస్తు చేసుకునేందుకు చివరి జనవరి 18
## మౌఖిక ఇంటర్వ్యూలు జనవరి 22 - పిడి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

పొరుగు సేవలు విధానంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టును భర్తీ కోసం ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ల కు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా, ఎ.పి.ఎం.ఐ.పి., పథక సంచాలకులు/ జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఏ దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.సదరు పోస్టు కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకము (ఎ.పి.యమ్.ఐ.పి), తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి కార్యాలయములో విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ఖాళీగా వున్న మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు పోస్టును పొరుగుసేవలు (అవుట్ సోర్సింగ్-ఎ.పి.సి.ఒ.యస్) ద్వారా భర్తీ చేయుటకు, బి.టెక్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) విద్యార్హత కలిగిన అభ్యర్దుల నుండి దరఖాస్తులను కోరుచున్నాము. కావున, ఆసక్తిగల అభ్యర్దులు వారి యొక్క దరఖాస్తుతో పాటు యస్.యస్.సి, ఇతర విద్యార్హతలు మార్కుల జాబితా మరియు "కుల ధృవీకరణ" పత్రములను విధిగా జతపరచి, ఈ కార్యాలయ ఇ-మెయిల్ apmiprecruitment @gmail.com కు తేది 18 తేది 2025 సాయంత్రం 5 గం. లోపు పంపవలెను మరియు జనవరి 22తేది 2025 ఉదయం 10.30 గం.లకు వైటిసి భవనం, రూరల్ తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన, బొమ్మూరు నందు గల ఎపిఎమ్ఐపి కార్యాలయం వద్ద జరుగు మౌఖిక పరీక్షకు అన్ని ధృవ పత్రములతో, ఒక ప్రతి నకలుతో హాజరు కావలెనని తెలియ చేశారు. ఇతర వివరములకు సెల్ నెంబరు 7995087141 ను కార్యాలయ పనీ వేళల్లో సంప్రదించాలని తెలియచేసారు.

# రామచంద్రపురం ఎస్ఐ గా నాగేశ్వరరావు!
## బాధ్యతల స్వీకరణ



ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం ఎస్ఐగా ఎస్.నాగేశ్వరరావు నియమితులయ్యారు.దీంతో నాగేశ్వరావు విధులలో చేరారు. కాట్రేనికోనలో పనిచేసిన నాగేశ్వరరావు ఎన్నికల అనంతరం విఆర్ నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. అంతకుముందు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన పాటి వాసు వివాదాల నేపథ్యంలో వారం రోజులు పనిచేసి ఇక్కడ నుండి బదిలీపై వెళ్లిపోయారు. ఎట్టకేలకు రెగ్యులర్ ఎస్ఐగా నాగేశ్వరరావు నియామకం పట్ల రామచంద్రపురం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాట నిలబెట్టుకుని మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్!

## శలపాక బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం.

ప్రజాభూమి,రామచంద్రాపురం.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శెలపాక గ్రామంలో హత్యకు గురైన బాధిత కుటుంబాలకు ఆయన ఇచ్చిన హామీ మేరకు శనివారం ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.సాధారణంగా రాజకీయ నాయకులు ఎన్నో హామీలు ఇస్తుంటారు.పని ఒత్తిడిలో పడి మర్చిపోతుంటారు ఇది సాధారణంగా జరిగేదే కానీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాటిస్తే తప్పకుండా నూరు శాతం అమలు చేస్తారని మరోసారి నిరూపించు కున్నారు. వివరాల్లోకి వెళితే గత దీపావళి పండుగ రోజున కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురైన సంగతి పాఠకులకు విదితమే. ఆ కుటుంబాలను వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం వేరు వేరుగా ఆ



కుటుంబాలను పరామర్శించారు .అప్పటికప్పుడు మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఆ తర్వాత మంత్రి సుభాష్ బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఆ సమయంలో భర్తను కోల్పోయి ఎనిమిది నెలల చిన్నారితో ఉన్న బత్తుల శ్రీవల్లి ను చూసి మంత్రి చలించిపోయారు. భర్తను కోల్పోయి ఉపాధి కరువైన అభాగ్య మహిళను, ఆ చిన్నారిని ఆదుకుంటానని మాట ఇచ్చారు మంత్రి సుభాష్. ఆ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చిన్నారి పవన్ కుమార్ భవిష్యత్తు కోసం రూ.50 వేల రూపాయలు చెక్ ను శనివారం శలపాక గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు, మాజీ సర్పంచ్ పోతురాజు భీమారావులకు అందజేశారు. సాటి మనిషిగా, మానవత్వంతో రూ.50 వేల చెక్కును మంత్రి సుభాష్ తన వ్యక్తిగత నిధుల నుంచి ఇచ్చి మరోసారి మానవత్వం చాటుకున్నారని పలువురు ఈసంధర్భంగా ప్రశంసించారు. మంత్రి సుభాష్ దాతృత్వం కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, ఇప్పటికే రామచంద్రపురం నియోజవర్గంలో అనేకమంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు తన వ్యక్తిగత నిధులను హెచ్చించి ఆర్థిక సహాయం అందిస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. మంత్రి సుభాష్ రాజకీయాల్లో రాకముందే గత 20 ఏళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకున్నారు. శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ (ఎస్ ఏ ఎఫ్ ) ద్వారా నిరు పేదలను ఆదుకునేందుకు ఇటీవల మంత్రి సుభాష్ రూ. 1 కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# గ్లోబల్ డెవలప్మెంట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు అవగాహన!

**కళాకారులచే వీధి నాటకం ద్వారా అవగాహన.**
**ప్రజా ఆరోగ్యానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం.**
**సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు.**

ప్రజాభూమి ,రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో ఇనిస్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ ద్వారా గర్భిణీ స్త్రీలు,చిన్న పిల్లలకు పోషకాహార పదార్థాలు వాడడం వల్ల కలిగే ప్రయోజనాలు గురుంచి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శనివారం హసన్ బాధలో అయోడిన్ లోపం వలన కలిగే అనారోగ్య సమస్యల గురించి గ్రామ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో, వీర్నాల కామాక్షి, ఎమ్.రవితేజ కళాకారులచే వీధి నాటకం ద్వారా




గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పాల్గొని ప్రసంగిస్తూ ప్రజల్లో ఆరోగ్యం పట్ల చైతన్యం కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని,ముఖ్యంగా ఈ ప్రదర్శనలో ఇచ్చిన కళాకారులు చాలా చక్కటి గాత్రంతో, ఆరోగ్యవంతమైన హాస్యం జోడించి ప్రజలకు అవగాహన కల్పించారని వారిని అభినందిస్తూ దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, ఇలాంటి ప్రదర్శనలు ఇంకా ఇంకా మా గ్రామంలో ప్రదర్శించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నీలం భవాని,ఏ.ఆర్.డబ్లు సుంకర జ్యోతి, ఎంఎల్ఎచ్పి లిడియా,ఏఎన్ఎం వెంకట రమణ, ఆశా వర్కర్స్,అంగన్వాడీ టీచర్లు, గ్రామ మహిళలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 246 కోట్లతో రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధి! మరో రూ.123 కోట్లతో ప్రతిపాదనలు.

**డ్వాక్రా సంఘాలకు రూ.116 కోట్లు పంపిణీ.**
**పార్టీలకు అతీతంగా సంక్షేమం అమలు.**
**మీడియా సమావేశంలో మంత్రి సుభాష్.**

ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం నియోజవర్గంలో రూ.246 కోట్ల రూపాయలు హెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. శనివారం ఆయన రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు పూర్తయిన సందర్భంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని మీడియా సమావేశం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, కక్ష సాధింపు లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా రామచంద్ర



పురం నియోజవర్గంలో రోడ్ల మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ద్వారా రూ.15 కోట్లు హెచ్చించి పనులు చేస్తున్నట్టు తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా రూ. 9.72 కో ట్లతో పనులు, డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు రూ. 116 కోట్లు అందించామన్నారు. ఇటీవల వరదల వల్ల జరిగిన పశునష్టం, కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణం, పశువుల షెడ్ల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయించా మన్నారు. గడచిన ఆరు నెలల్లో రూ. 246 కోట్లతో రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి చేసామని వెల్లడించారు. నియోజవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కింద రూ.73. 84 కోట్లు పంపిణీ చేసామన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా రూ.6.89 కోట్లతో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 46 మంది నిరుపేదలకు రూ.86 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని ప్రకటించారు. గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టేసారని విమర్శించారు. పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపా రన్నారు. తగదునమ్మా అంటూ ఇప్పుడు నిరసనలు వ్యక్తం చేయడం, కూటమి ప్రభుత్వ%శీ% పై బురద చల్లే ప్రయత్నంలో భాగమన్నారు. సిఎం చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలోనే 1.5 లక్షల ఉపాధ్యాయ పోస్టులు నియామకం చేపట్టారన్నారు. ప్రస్తుతం మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16,450 ఉపాధ్యాయ పోస్టులు నియామకానికి కసరత్తు జరుగుతుందన్నారు. జగన్ హయాంలో ఒక ఉద్యోగమైన ఇచ్చారా అని మంత్రి సుభాష్ ప్రశ్నించారు.

# కలెక్టర్ల తో డిసెంబరు 30 న రెవెన్యు మంత్రి ప్రాంతీయ సదస్సు - కలెక్టరు ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రెవిన్యూ విభాగంలో ఆధ్వర్యంలో చేపడుతున్న పౌర సేవలకు చెందిన ప్రగతి పై రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి శ్రీ అనగని సత్య ప్రసాద్ డిసెంబరు 30 న జిల్లా కలెక్టర్ లతో అమరావతిలో ప్రాంతీయ సదస్సు లో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శనివారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, కలక్టరేట్ పరిపాలన అధికారి ఎమ్. అలీ లతో రెవిన్యూ అంశాలపై కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సు లని పూర్తి స్థాయిలో విజయవంతం చెయ్యడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో ఆయా



గ్రామ రెవెన్యూ సదస్సు లని నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. రెవిన్యూ శాఖ మంత్రి కలెక్టర్ల తో నిర్వహిస్తున్న ప్రాంతీయ సదస్సు లో ఫ్రీహోల్డ్ / తదుపరి రిజిస్టర్ చేయబడిన ఫ్రీహోల్డ్ భూముల యొక్క పునఃపరిశీలన స్థితి, ప్రజా సమస్యల పరిష్కార విధానం) నీటి పన్ను, ప్రభుత్వ లే భూముల రక్షణ, ఆక్రమణల క్రమబద్ధీకరణ, ఇంటి స్థలాల స్థితి, గ్రామసభ ఫిర్యాదుల పరిష్కార స్థితి, సర్వే రాయిపై పేర్ల తొలగింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా, రెవిన్యూ డివిజన్, మండల స్థాయి పనితీరుపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ రెవెన్యూ సదస్సు లలో వొచ్చిన అర్జీలను తప్పనిసరిగా పిజిఆర్ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, మంత్రుల, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారుల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అజెండా అంశాలకు సంబంధించి నివేదికలతో క్షేత్ర స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆమేరకు సమన్వయం చేసుకోవాలనీ జిల్లా రెవిన్యూ అధికారి నీ కలెక్టరు ఆదేశించారు.

# వెంకటాయపాలెం కమ్యూనిటీ హాల్ పై అనవసర రాద్ధాంతం!
## - గత వైఎస్ఆర్సిపి అవినీతిపై చర్చించేందుకు డిబేట్ కు సిద్ధం.
## - కార్మిక శాఖ మంత్రి సుభాష్.



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం నియోజవర్గం వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ విషయంలో వైఎస్ఆర్సిపి నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు. భవన నిర్మాణం పూర్తి కాకుండా అనధికారికంగా అద్దెకు ఇవ్వడం పై వచ్చిన ఫిర్యాదు మేరకు అన్ని ఆధారాలతో మండల జెఈ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నిజా నిజాలు తెలుసు కోకుండా తనపై నిందలు వేయడం సారికాదు అన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ విచారణ అధికారిని నియమించారని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. వెంకటాయపాలెం సర్పంచ్, రాజ్యసభ సభ్యులు పిల్లి.సుభాష్ చంద్రబోస్, అతని కుమారుడు వాస్తవాన్ని వక్రీకరిస్తూ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత వైసిపి పాలనలో జరిగిన అవినీతిపై పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి సుభాష్ ఈసందర్భంగా ప్రశ్నించారు. పైగా తమ పార్టీలో కి రానందుకే తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. వైసిపి నాయకులను పార్టీలోకి ఆహ్వానించే అవసరం తమకు లేదన్నారు. నవరత్నాల పేరుతో నియోజకవర్గంలో అవినీతి జరిగిందని అన్నారు. జగనన్న కాలనీ లేఅవుట్ల ల్యాండ్ ఫిల్లింగ్, ఈ క్రాప్ ఇన్సూరెన్స్ లో, ద్రాక్షారామ దేవాలయంలో, రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో జరిగిన అవినీతిపై డిబేట్ కు రావాలని మంత్రి ఈసంధర్భంగా సవాల్ విసిరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దూరమని, అదే సమయంలో అవినీతిని సహించబోమని మంత్రి సుభాష్ ఈసందర్భంగా హెచ్చరించారు.

# అన్నవరం సత్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకున్న ఎస్వీఎస్ అప్పలరాజు, అడబాల భాస్కర్ రావు

ప్రజా భూమి జగ్గంపేట

అన్నవరం సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అప్పలరాజు, పుష్కర్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కర్ రావు ఆంధ్ర ప్రదేశ్ లోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొట్టమొదటిసారిగా పుష్కర్ కమిటీ చైర్మన్ అయిన సంద ర్భంగా అన్నవరం సత్యనారాయణమూర్తి స్వామివారి దర్శించుకుని అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలతో ఆశీర్వాదం పొంది ఆ తరువాత అన్నవరం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ని కలిసి వారిని సత్కరించడం జరిగింది



## శ్రీ రంగనాథ స్వామి క్యాలెండర్ల ను ఆవిష్కరించిన చైర్మన్ సుధీకర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పురాతన ప్రసిద్ధి చెందిన పులివెందులశ్రీ రంగనాథ స్వామి వారి 2025 నూతన క్యాలెండర్ లను శనివారం స్థానిక శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి లాంఛ నంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీ రంగనాథ స్వామి వారి క్యాలెండర్ ను రూపొందిం చడంలో కృషి చేసిన శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అభినందించారు. క్యాలెండర్ లు ఆలయంలో భక్తులకు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు. రాబోయే నూతన సంవత్సరం, ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం పలు వసతి సౌకర్యాలను ఏర్పా టు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే ముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారి కళ్యాణం ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కొట్టే వెంకటరమణ, శ్రీ రంగనాథ ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, రాజసింహ శర్మ,శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనా యకులు, ప్రతినిధులు కూరగాయల ప్రసాద్, బాబు ,గంటా సుబ్బరాయుడు, ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, పులివెందుల

నేడు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనిందని విద్యుత్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఆదివారం ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33 కె. వి ఎలక్ట్రికల్ లైన్స్ మరమ్మ త్తుల కార్యక్రమం ఉన్నందున పట్టణం లోని ఫైర్ స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, శ్రీనివాస హాల్ రోడ్డు, జెండా మాను వీధి, రోటరీ పురం, ఉలి మెల్ల రోడ్డు అహోబిలాపురం, ముద్దనూరు రోడ్డు, చెన్నారెడ్డి కాలనీ, నగరిగుట్ట ,చిన్నన్న రూములు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరా యం కలగనుందని, కావున వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు

## ఎంపీడీవో పై దాడిపై నల్ల బ్యాడ్జీలతో నిరసన

ప్రజాభూమి ముద్దనూరు



శుక్రవారం గాలివీడు ఎంపీడీఓ జహార్ బాబుపై జరిగిన దాడి హేయమైనదిని ఎంపీడీవో ముకుంద రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయం ఆవరణంలో శనివారం తన సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలుధరించి నిరసన వ్యక్తం చేశారు.

## మండలం స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కాశీనాయన మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నరసాపురం యందు మండలం స్థాయిసైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రధానోపాధ్యాయులు మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులుకు మండలం స్థాయి సైన్స్ ఫెయిర్ మండల విద్యాశాఖ ఎంఈఓ నిర్మలా అధ్యక్షత పాఠశాలలో బెస్ట్ సైన్స్ ఎక్స్పరిమెంట్లు ప్రాజెక్టులు విద్యార్థులు తీసుకొని మధ్యాహ్నం నుండి ప్రదర్శనలు జరిగాయ. ఈ కార్యక్రమంలో మండలంలో టీచర్ ప్రాజెక్టు విభాగం యందు మొదటి బహుమతి ప్రదర్శన జామెట్రిక్ పార్క్ మీద ఏపీ మోడల్ పాఠశాల ఉపాధ్యాయురాలు పెర్సీ ప్రీతిమా మరియు టీచర్ విద్యార్థుల విభాగం యందు వాటర్ ఫీరిఫర్ మీద జిల్లా పరిషత్ పాఠశాల ఇటుగులపాడు ఉపాధ్యాయులు అనిల్ కుమార్ విద్యార్థి ప్రతాప్ మొదటి బహుమతి రావడం జరిగింది. అదేవిదంగా సమూహ ప్రాజెక్టు సంబందించిన భూమిని కాపాడటం విభాగం క్రింద ప్రాథమికొన్నత పాఠశాల రెడ్డికొట్టాల చెందిన ఉపాధ్యాయులురాలు విజయలక్ష్మి విద్యార్థులు రేష్మా బీ అభిషా మొదటి బహుమతి రావడం జరిగింది . వీరు అందరూ 3 వ తారికి జిల్లా ప్రదర్శనకు ఎంసిహెచ్ మెయినా పాఠశాల మద్రాస్ రోడ్ కడప వెళ్ళవలసి ఉంటుంది. అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో నరసాపురం హై స్కూల్ ఉపాధ్యాయులు శివప్రసాద్ అని పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎంసిహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుడ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వరుడు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా 2వ శనివారం పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ ఈఓ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో స్వామివారికి అభిషేకం, నక్షత్ర హారతి, కుంభహారతి, మంత్రపుష్పం, మహా మంగళ హారతి, అర్చన తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. ధనుర్మాస పూజల్లో భాగంగా భక్తులు ప్రతి రోజు ఉభయదారలుగా పూజలు నిర్వహించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. ధనుర్మాసంలో ప్రతిరోజూ ఉదయం 5.00 గంటలకు ఆలయ అర్చకుల నేతృత్వంలో స్వామివారికి దేవదేవుని విశేష అలంకారాలు, పూజలు జరుగుతాయని తెలిపారు. మహిళలు ఆలయంలో స్వామివారి ఎదుట కోలాటంతో పాటలు పాడి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రైతుల సమస్యలను తీర్చేందుకు రైతులు వద్దకే రెవిన్యూ సదస్సులు

ప్రజాభూమి పులివెందుల టౌన్



రైతుల సమస్యలను తీర్చేందుకే రైతుల వద్దకే అధికారులు వచ్చే విధంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని, ప్రజలు రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ నజీర్ అహ్మద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రబెల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. అనంతరం రెవిన్యూ సదస్సులో రైతుల సమస్యలను సానుకూలంగా విని అర్జీలను తాసిల్దార్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మల్లికార్జున యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబ సభ్యుల ఆత్మహత్యలు

### బంధువులను, విచారించిన కలెక్టర్

ప్రజాభూమి పులివెందుల టౌన్



సింహాద్రిపురం మండలంలోని దిద్దేకుంట గ్రామంలో శుక్రవారం రాత్రి ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబ సభ్యుల మృతదేహాలను శనివారం కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అనంతరం వారి బంధువులను కలిసి సంఘటనపై విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , వేంపల్లె మండల పరిశీలకుడు టీడీపీ సీనియర్ నేత రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టిన జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య

ప్రజాభూమి పోరుమామిళ్ల:




2024లో జనసేన 100% శాతం అఖండ విజయం నమోదు చేసిన జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం ఎన్నిక కావడంతో పోరుమామిళ్ల మండలానికి చెందిన శీలంశెట్టి లక్ష్మయ్య, అన్నం గోవిందు పోరుమామిళ్ల నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం పోరుమామిళ్ల నుంచి శీలంశెట్టి లక్ష్మయ్య, అన్నం గోవిందు కలసి ముందుగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నుండి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పేద బలహీనవర్గాలు బతుకులు బాగుపడాలంటే జనసేన పార్టీ అధికారంలోకి రావాలని, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలని పేర్కొన్నారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ 100% శాతం విజయం సాధించి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందని, వీరు భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్య మంత్రిగా అలంకరించాలని పోరుమామిళ్ల నుండి పాద యాత్రను చేపట్టడం జరిగిందని గత వారం రోజులు క్రిందమే పెంచలకోనకు కుటుంబ సభ్యులతో పాదయాత్ర చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు పొందామని మొదటిసారి జనసేన పార్టీ అధికారంలోకి రావాలని పాదయాత్ర చేయడం జరిగిందని ఆయన డిప్యూటీ సీఎం అయ్యాక ఇప్పుడు మళ్లీ తిరుమల వెంకటేశ్వర స్వామి ముక్కు తీర్చుకునేందుకు తిరుమలకు రెండోసారి పాదయాత్రగా వెళ్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ విజయలక్ష్మి, జనసేన నాయకులు నగిరి రమణయ్య, రామాయణపు రామ్మోహన్, తమ్మిశెట్టి రమణయ్య, శీలంశెట్టి లక్ష్మయ్య, బొల్లు వెంకట సుబ్బయ్య, గాజుల వెంకటసుబ్బయ్య, ఉంద్రా నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న కాలేజీ ప్రాంగణం: పట్టీ పట్టనట్లుగా అధికారులు, పాలకులు

### తక్షణమే చర్యలు తీసుకోవాల ని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మురికినీరు సెలయేరుల పారుతూ కంపు కొడుతున్న అటు పంచా యతి అధికారులు కానీ ప్రజాప్రతి నిధులు కానీ కాలేజీ అధికారులు కానీ పట్టించుకోక పోవడం దౌర్భా గ్యమని ఆల్ ఇండియా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శని వారం పోరుమామిళ్ల పట్టణంలోని కాలేజీ ప్రాంగణాన్ని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ జి. గంగన్న, సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, పబ్లిసిటీ ఆఫీసర్ పనీరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శ్రీనివాసులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణములోని డ్రైనేజీవ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అనేక పర్యాయాలు అధికారులకు స్థానికు లు ఫిర్యాదు చేసిన నామమాత్రంగా అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. కాలేజి గేటు ముందుబాగంలో ఒక ప్రక్క గుంత త్రవ్వి వదిలి వేయడంమరొక ప్రక్క మురికినీరు యేరులాపారుతూ కంపు కొడుతోంది. కనీసం గుంతపై బండ కూడా వేయకపోవడంతో మురికి నీటిలోనే విద్యార్థులు నడు చుకుంటూ వెళున్నారు. మరొక ప్రక్క కాంట్రాక్టర్ అస్తవ్యస్తంగా రోడ్డునిర్మాణ పనులు చేశారు. కాలేజి దగ్గర నుండి సింగిల్ రోడ్డు వేశారు అందులో బాడుగ వాహనాలు, కార్లు, వరుసగా ఉంచడంతో పాటు, వాటిని ఆను కుని మురికినీరు పారుతుండటంతో విద్యార్థులు కళాశాలకు వచ్చే సమ యంలో నడిరోడ్డుపైకి రావడంఎదు రుగా వాహనాలు వచ్చి ప్రమాదా లకు గురవుతున్నారన్నారు. డ్రైనేజీ ఒకపక్క పారుతూ ఉంటే మురికి నీటిలో పక్కనే ట్రాన్స్ పార్మర్ ఉండ దంతో పొరపాటువిద్యుత్తు సరఫరా జరిగితే ఆ చుట్టుపక్కల ఉన్నవారి లో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు .దీనిపైన సోమవారం జిల్లాకలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన దాసరి రవిశంకర్



ప్రజాభూమి, కడప

కడప జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా దాడికి గురైన ఎంపిడివో ను పరామర్శించడానికి కడప కు వచ్చిన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ పూల బుకే యిచ్చి ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ ఎంపిడివో పై జరిగిన దాడి సంఘటన తెలియగానే స్పందించడం ఆయన పరిపాలన దక్షతకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే పవన్ కళ్యాణ్ మరుసటి రోజే కడపకు రావడం హర్షనీయ మన్నారు. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్త శుద్ధి ఏమిటో అర్థమవుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం లో ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను వెన్నంటి ఉన్నాననే భరోసా కల్పించారని దాసరి రవిశంకర్ స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

ప్రజాభూమి, పులివెందుల





పులివెందులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వర ప్రసాద్ అన్నారు.శనివారం మున్సిపల్ కార్యాల యంలో నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావే శంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న నీటి సమస్యను, డ్రైనేజీ సమస్యను ,వీధిలైట్ల సమస్యను పరిష్కారానికి కృషి చేద్దాం అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వీధిలైట్ల సమస్య పట్టణంలో ఎక్కువగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రింగ్ రోడ్డు చుట్టూ లైట్లు వెలగడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రింగ్ రోడ్డు నుండి బ్రాహ్మణ పల్లె ఊర్లో వరకు విద్యుత్ స్తంభాలు ఉన్నా కూడా విద్యుత్ దీపాలు లేవని , పులివెందుల నుండి గ్రామంలోకి నడిచి వెళ్లేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని తొందరగా వీధి దీపాలు వేయించాలని కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పట్టణంలోని వీధి దీపాల సమస్య ఎక్కువగా ఉందని తొందరలోనే పరిష్కారం చేస్తామని చైర్మన్ వరప్రసాద్ వారికి తెలిపారు. అలాగే డ్రైనేజీ సమస్యలు, నీటి సమస్యలు తలెత్తకుండా చూస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని మున్సిపల్ పాలకవర్గం :ఇష్టానుసారంగా కౌన్సిల్ సమావేశం

### సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం వద్ద బైఠాయించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల






పులివెందుల పట్టణంలోని మున్సిపల్ కార్యాల యం వద్ద ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శనివారం నిరసనకు దిగారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఉండడంతో ఆయన మున్సిపల్ సమా వేశానికి హాజరయ్యారు.ఆయన సమయానికి వచ్చినా పాలకవర్గం ఎవరు రాకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశ హాల్ నుండి బయటకు వచ్చి మున్సిపల్ కార్యాలయం బయట బైఠాయించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నన్ను అవమానించడా నికే వైసీపీ కౌన్సిలర్లు,ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సమయా నికి రాలేదు. ఈరోజు సమావేశాన్ని వాయిదా వేసి మరోరోజు నిర్వహించాలి' అని ఎమ్మెల్సీ కోరారు. నేను వచ్చి అరగంట తర్వాత వైసీపీ ప్రజాప్రతి నిధులు రావటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వచ్చే సమావేశం కల్లా గాడిలో పెట్టే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వచ్చే సమావేశాన్ని సమయపాలన పాటించే విధంగా చేస్తామన్నారు. ఇష్టం వచ్చినట్లు పాలకవర్గం చేస్తూ పోతూ ఉంటే ఊరుకుండేది లేదని, సమావే శానికి నేను హాజరవుతున్నానని తెలుసుకొని మామూలుగా 10:30కు సమావేశం జరగాల్సి ఉంటే నేను వచ్చానని ఉద్దేశంతో, కౌన్సిలింగ్ సభ్యులంతా రాకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నిం చారు. సమస్యలపై కౌన్సిలింగ్ లో ప్రశ్నిస్తానని భావంతోనే ఈ విధంగా పాలకవర్గం చేస్తుందని ఆయన విమర్శించారు. గతంలో మున్సిపల్ సమావేశాన్ని నాలుగు సార్లు వాయిదా వేయడం జరిగిందన్నారు.ఒకసారి చైర్మన్ లేదని, జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటన వస్తున్నారని, ఇలా అనేక కారణాలు చెప్తూ వాయిదా వేస్తూ వస్తున్నా రన్నారు. ఈరోజు నేను 10 గంటల 25 నిమిషాలకు సమావేశానికి రావడం జరిగింది అన్నారు. కేవలం నన్నుఅవమానపరిచేందుకే ఈ విధంగా పాలక మండలి సభ్యులు చేస్తున్నారన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ వీధిదీపాలు వెలగడం లేదని, పట్టణములో అక్కడక్కడ వీధిలైట్లు వెలగడం లేదని ఇలాంటి సమస్యలు పైన మాట్లాడేందుకు వస్తే సమావేశం ఇష్టానుసారంగా పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో తాగునీటి సమస్య, అసంపూర్తిగా ఉన్న రోడ్లు ఇలాంటి వాటిపై చర్చించాలని వస్తే పాలకమండలి ఎందుకో భయపడుతున్నట్లు కనిపిస్తుందని ఆయన అన్నారు.ఇందుకు సహక రించిన అధికారులను పై చర్యలు తీసుకునేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఆయనతో పాటు వచ్చిన బొజ్జ మైసూరా రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, బాబు, గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే కమిషనర్ అక్కడికి వచ్చి ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ని బ్రతిమలాడే ప్రయత్నం చేశారు.

## గండిక్షేత్రం లో పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి, చక్రాయపేట



చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రం లో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారని ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి లు తెలిపారు. శనివారం శని త్రయోదశి కావడం వల్ల భక్తులు తెల్లవారుజామున నుంచే గండిక్షేత్రం కు చేరుకుని ఇక్కడ ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. శని త్రయోదశి కారణంగా ఆంజనేయ స్వామి ని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు కేసరిస్వామి , రాజాస్వామి లు తెలిపారు. గండిక్షేత్రం కు వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

## మండల బిజెపి అధ్యక్షునిగా సురేంద్ర నాథ్ రెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు



మండల బిజెపి అధ్యక్షునిగా సురేంద్ర నాథరెడ్డి ఏక గ్రీవంగా ఎన్నిక య్యారు. బిజెపి ఎమ్మెల్యే విప్ ఆదినారాయణ రెడ్డి, మండల నాయకుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు వంగల శశి భూషణ్ రెడ్డి, ఆధ్వర్యంలో బూత్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ సురేంద్ర నాథ్ రెడ్డి పార్టీ కోసం ఎంతో శ్రమించినటువంటి వ్యక్తిగా గుర్తించి బిజెపి ముద్దనూరు మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం
## -ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం రాజీలేని రాజీలేని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. శనివారం హిందూపురం పట్టణంలోని వెంకటేశ్వర ఐటిఐ కళాశాల ఆవరణలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబావలి తదితరులు ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాబావలి మాట్లాడుతూ, గత 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేండ్రం లో అధ్యయనం – పోరాటం నినాదంతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. 1970 డిసెంబర్ 28, 29 , 30, 31 వ తేదీలలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, ఆశయాలతో అందరికీ ఉచితమైన విద్యని ప్రభుత్వాలు అందించాలని, చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న డిమాండ్లతో ఈ విద్యార్థి సంఘం ఏర్పడిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, విద్యా ప్రైవేటీకరణ కు కార్పొరేటీకరణ వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ పవన్ హుసేన్, అఫ్రిద్, హుస్సేన్, మంజునాథ్, మూర్తి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# గాండ్లవారిపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**ప్రజాభూమి, ముదిగుబ్బ**

ముదిగుబ్బ మండల పరిధిలోని గాండ్లవారిపల్లి గ్రామంలో శనివారం క్రైస్తవ సోదర, సోదరీమణులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను రాచానపల్లి యేసు కృపా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరుపుకొన్నారు. అనంతపురం జిల్లాపాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు యేసు కృపమందిరం సంఘ కాపరి జి నవీన్ కుమార్ మాట్లాడుతూ యేసు ప్రేమ స్వరూపి అని పొరుగు వారిని ప్రేమించాలని పేదవారికి సహాయపడాలని చెప్పినట్లు చెప్పారు. ప్రేమమయుడు క్రీస్తు జన్మదినం సర్వ మానవాళికి పవిత్రదినమని క్రీస్తు బోధనాలు అనుసరణీయం, ప్రపంచ మానవాళికి శాంతి, సామరస్యాలతో జీవించడానికి వైశాల్యాలు వీడి సన్మార్గంలో నడవడానికి సోదరభావం పెంపొందించడానికి జన్మించిన దేవదూత ఏసుక్రీస్తు అనిఅన్నారు క్రీస్తు బోధనలు, జీవితము, త్యాగము సమస్త మానవాళికి స్ఫూర్తిదాయకమని వివరించారు. అనంతరం లీనాదేబోరా, ఉపసర్పంచ్ చిన్నప్పయ్య, గ్రామ పెద్దలు రెడ్డివారి కోనయ్య, వేమనారాయణ, చంద్రప్ప, పెద్దనాగయ్య, పోతుశివ, పాస్టర్ ఫిలిప్, సిస్టర్ అమృతమ్మ చేతుల మీదుగా 100 మంది స్త్రీ, పురుషులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.

# వైకాపా నిరసనలు హాస్యాస్పదం
## -రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



వైకాపా అధికారంలో ఉన్న సమయంలో ఎడాపెడా విద్యుత్ చార్జీలను పెంచి ప్రస్తుతం నిరసనలు వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పరిమళ విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై ఎనలేని భారాన్ని మోపిందని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆయా చార్జీలను సర్దుబాటు చేస్తున్న నేపథ్యంలో వైకాపా నాయకులు నిరసనలు చేయడం సిగ్గుచేటన్నారు. వైకాపా ఎన్ని ధర్నాలు, కార్యక్రమాలు నిర్వహించినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అధికారంలో ఉన్న సమయంలో దోచుకోవడం, దాచుకోవడం రెండే మాటలు తెలిసిన వైకాపా ప్రస్తుతం మొసలి కన్నీరు కారుస్తూ నిరసనలు చేయడం తగదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన జగన్మోహన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదన్నారు. కనీసం ఇప్పటికైనా వైకాపా శ్రేణులు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని పరిమళ హితవు పలికారు.

# మాలధారులకు అన్నదానం

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి సన్నిధానంలో శనివారం మున్సిపల్ కౌన్సిలర్ మద్దన జయప్ప సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు. తొలుత దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు ప్రారంభ మయ్యాయి. మూలవిరాట్ అయ్యప్ప స్వామి విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అయ్యప్ప మాలదారులు ప్రత్యేక భజనలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మద్దన జయప్ప మాట్లాడుతూ, కఠోర నియమాలతో అయ్యప్ప మాలధారులు దీక్ష చేయడం, అలాంటి మాలధారులకు అన్నదానం నిర్వహించడం ఎంతో పుణ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మద్దన జయప్ప కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మద్దన జయప్ప ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, కమిటీ ప్రతినిధులు, అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సరానికి గ్రీటింగులు, బొకేలను ఆపేద్దాం

## మొక్కలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం.

**ప్రజాభూమి, లేపాక్షి**



ఈ ఏడాది నూతన సంవత్సరానికి ఓ నూతన ఒరవడిని తీసుకువస్తామని జవహర్ నవోదయ విద్యాలయ ప్రధాన ఆచార్యులు నాగరాజు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ నాయక్, సత్య సాయి జిల్లా కార్యదర్శి జయ నాయక్ లు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ మాట్లాడుతూ, రాజస్థాన్ రాష్ట్రంలో రాజ అభయ సింగ్ 1730వ సంవత్సరంలో నూతన భవన నిర్మాణం కోసం చెట్లను నరుకుతుంటే బిస్నోయి తెగ వారు చెట్లను కొట్టకుండా అడ్డుకున్నారన్నారు .అదే సమయంలో అమృతా దేవి అనే మహిళ 363 మంది మహిళలతో చెట్లను నరకకుండా నిరసన వ్యక్తం చేసిన ఘనత ఆమెకు దక్కిందన్నారు. చెట్లను నరుకుతుంటే స్త్రీలు ఆ చెట్లను కౌగిలించుకొని అడ్డుకోవడం జరిగిందన్నారు. రాజాజ్ఞ మేరకు అమృతాదేవితో సహా 363 మంది స్త్రీలను చెట్లతో పాటు నరికి వేసిన ఘనత ఆ రాజుకే దక్కిందని పేర్కొన్నారు బిస్నోయి తెగ స్త్రీలు చేసిన త్యాగానికి రాజా సింగ్ కృంగిపోయి తన మనసును మార్చుకొని పర్యావరణ పర్యటనలో భాగంగా పలు మొక్కలను నాటించడం జరిగింది అన్నారు. చివరకు ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని రాజు ప్రజలను ఆజ్ఞాపించడం జరిగిందని పేర్కొన్నారు. పచ్చదనం వల్లనే సమస్త జీవరాసులు సంతోషంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ, చెట్ల పెంపకాన్ని శాస్త్రీయంగా నిరూపించడం జనవిజ్ఞాన వేదిక సభ్యులకే సాధ్యమన్నారు. అదేవిధంగా మూఢవిశ్వాసాలను నమ్మకాలను పూర్తిగా నశింప చేసేందుకు ప్రజల్లో జన విజ్ఞాన వేదిక సభ్యులు చేస్తున్న కృషిని కొనియాడారు. అందులో భాగంగానే ఉపాధ్యాయులకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు జయ నాయక్, సుధాకర్, రాధారెడ్డి, అంబురాజన్, వన్నూరు వలి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# క్రీడలతోనే శారీరక ,మానసిక ఒత్తిళ్లు దూరం
## నవోదయ వార్షిక క్రీడోత్సవంలో హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్.



**ప్రజా భూమి, లేపాక్షి**



నేటి ఆధునిక సమాజంలో క్రీడలతోనే విద్యార్థులకు మానసిక, శారీరక ఒత్తిళ్ళను దూరం చేయవచ్చునని హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ విద్యార్థులకు సూచించారు. శనివారం స్థానిక జవహర్ నవోదయ విద్యాలయాలో వార్షిక క్రీడోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర , సైంటిస్ట్ సందీప్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మార్చి ఫాస్ట్ నిర్వహించి అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ, తాను కర్నూలు జిల్లాలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆనాటి క్రీడల పరిస్థితిని విద్యార్థుల కు వివరించారు. క్రీడల వల్ల మానసిక , శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు నన్నారు. అయితే క్రీడల్లో విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన సత్ప్రవర్తన వల్ల ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. ఎస్సై నరేంద్ర, సైంటిస్ట్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్సాహంతో చదువును కొనసాగించాలన్నారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ, తాము చదివే రోజుల్లో ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేవారు కాదన్నారు. అయినా ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. నేడు విద్యా విధానంలో ఆ పరిస్థితి లేదని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి -ఆర్డీవో కేశవ నాయుడు

**ప్రజాభూమి, రాప్తాడు :**



రెవెన్యూ సదస్సులో వచ్చే భూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి అని రెవెన్యూ అధికారులకు ఆర్డీవో కేశవ నాయుడు సూచించారు .శనివారం మండల పరిధిలోని హంపాపురం గ్రామంలో తాసిల్దార్ విజయ కుమారి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. రెవెన్యూ సదస్సులను ఆర్డిఓ కేశవ నాయుడు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ముఖ్యంగా పొలాల్లో రస్తా సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని సామరస్యంగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి పరిష్కరించాలని అన్నారు . గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాలు మంజూరు చేయాలని గ్రామస్తులు ఆర్డీవోకు విన్నవించారు రెవెన్యూ అధికారులు బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లేటప్పుడు రికార్డులన్నింటినీ కొత్తగా వచ్చే అధికారులకు అందజేసి వెళ్లాలని అధికారులకు ఆయన సూచించారు విధుల్లో రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు అనంతరం రైతుల దగ్గర నుండి వినతులను స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్ , ఎంపీటీసీ రవి తెదేపా నాయకులు జయప్ప ,ధనలక్ష్మి, ప్రతాప్ , సోము భాస్కర్ , సీతారాం , ఫీల్డ్ అసిస్టెంట్ మధు ,డీలర్ వెంకట్రా ముడు వీఆర్వోలుపంచాయతీ సిబ్బంది తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 30న నిరసన , ర్యాలీని విజయవంతం చేయండి

**ప్రజాభూమి, పుట్లూరు**



పుట్లూరు మండలంలో 30వ తేదీ సోమవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగిందని కావున ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని సిపిఐ, సిపిఎం పార్టీల మండల కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం, పార్టీల మండల కార్యదర్శులు డి పెద్దయ్య, సూరి మాట్లాడుతూ!డాక్టర్ బిఆర్, అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతపై రాజ్యసభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని,భారతదేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం పార్టీలకతీతంగా లౌకిక ప్రజాస్వామిక శక్తులు పెద్ద ఎత్తున పాల్గొని 30వ తారీకు జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పి వామిపక్షాల పార్టీల ఆధ్వర్యంలో కోరడమైనది. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్, మండల అధ్యక్షులు,,పెద్దన్న,భాస్కర్ రెడ్డి, నారాయణ,, పెద్దయ్య, బాలారంగప్ప, ,పెద్దయ్య, టీ,ఆదినారాయణ, ఒబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి కులాల సర్వే జాబితా పై 31.12.2024 వరకు అభ్యంతరాల స్వీకరణ
## - కలక్టర్ పి ప్రశాంతి

**ప్రజాభూమి,** రాజమహేంద్రవరం,



షెడ్యూల్డ్ కులాలకు చెందిన కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలు సర్వే ప్రక్రియ డిసెంబర్ 26 నుంచి చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.
షెడ్యూల్డ్ కులాల కులాల సర్వే జాబితా ప్రచురణ నిమిత్తం నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళికను ప్రకటించడం జరిగిందని డిసెంబర్ 31 వరకూ
కులాల సర్వే వివరాల జాబితాను ప్రభుత్వం నిర్ణీత ఫార్మాట్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాబితాలో అందించిన సమాచారానికి సంబంధించి పౌరులు లేదా ఏదైనా మూడవ పక్షం ఫిర్యాదులు లేదా అభ్యంతరాలను లేవనెత్త వచ్చునని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. సంబంధిత సెక్రటేరియట్‌లోని గ్రామ రెవెన్యూ అధికారి (%ఎ=ా%) పౌరులు లేదా ఏదైనా మూడవ పక్షం నుండి ఫిర్యాదులు లేదా అభ్యంతరాలను సేకరించి వాటిని పోర్టల్‌లో డిజిటలైజ్ చేస్తారన్నారు. ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత, గ్రామ రెవెన్యూ అధికారి లేవనెత్తిన సమస్యలపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహిస్తామని తెలిపారు. విచారణ సందర్భంలో కనుగొన్న వాటి ఆధారంగా, గ్రామ రెవెన్యూ అధికారి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు సిఫార్సులను సిద్ధం చేసి నివేదిక అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆమేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యొక్క సిఫార్సులను ధృవీకరిస్తారనీ , ఆ ధృవీకరణ పత్రాల ఆధారంగా అన్ని అంశాలు పరిగణించడం జరుగుతుందనీ, అవసరమైన ఆమోదాల కోసం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ధృవీకరించిన సిఫార్సులను తహశీల్దార్ కి పంపడం జరుగుతుందని పేర్కొన్నారు.
తహశీల్దార్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇద్దరి నుండి రిమార్క్‌లు మరియు సిఫార్సులను సమీక్షిస్తామని కలక్టర్ తెలియ చేశారు. సమీక్షను పూర్తి చేసిన తర్వాత, తహశీల్దార్ తుది నిర్ణయాన్ని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు.కులాల సర్వే నివేదికను ప్రచురించే ప్రక్రియను పూర్తి చేయడానికి క్రింది సమయ కార్యాచరణ ప్రణాళిక నిర్ణయించినట్లు తెలిపారు.
సంబంధిత గ్రామ సచివాలయాలు %డ% వార్డులలో షెడ్యూల్డ్ కులాల కుల సర్వే డేటాను 26.12.2024 న ప్రచురించడం జరిగింది. వీటిపై ప్రజల నుంచి అభ్యంతరాలను 26.12.2024 నుండి 31.12.2024 వరకు అందచెయ్యవచ్చు అని పేర్కొన్నారు. స్వీకరించిన అభ్యంతరాలను ఆన్‌లైన్ చేయడం మరియు డేటా యొక్క ధృవీకరణ26.12.2024 నుండి 06.01.2025 వరకు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.
గ్రామ వార్డు సచివాలయాల సంబంధిత కులాల కులాల తుది సర్వే డేటా 10.01.2025 న ప్రచురించనున్నట్లు కలక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677